# వాణి

తెలుగు అసోసియేషన్ సిడ్నీ

సంపుటి 58 సంచిక 137 ఏప్రిల్ 2021

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



మామిడి భారతదేశ గర్వఫలం

## విషయ సూచిక


**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి.......................................................................1**

సెక్రెటరీ రిపోర్ట్ **– అపర్ణ సుసర్ల..... ..................................................................................2**


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత – రంగారావు పెయ్యేటి .....................................................................................4

తెలుగు వారి సంవత్సరాది ఉగాది- శ్రీరాముల నవరాత్రి శ్రీరామనవమి - లలిత రాంభట్ల .......................................12

అష్టలక్ష్మి కుబేరయంత్రం - పెయ్యేటి శ్రీదేవి..........................................................................15

Sydney Telugu Seniors Event..........................................................................................20

గాజర్ హల్వా-కమల పరచ................................................................................................22

సంగీత నాదామృతం __ కృతి- డా.పద్మ మల్లెల.........................................................................24

శిధిల నగరం – 2 - జి.వి.సోమనాధ శాస్త్రి..........................................................................27

శుభాకాంక్షలు సమకూరు సుఖములకు! - విజయ చావలి ......................................................36

కరోనా తో కనిపించని 2020 సంవత్సరం-విజయ మాధవి గొల్లపూడి...........................................37

మహిమ – డి. కామేశ్వరి..................................................................................................43

సమస్యా పూరణం-శివప్రసాద్ చావలి .......................,.................................................49

పాట నేర్చుకుందామా/పాడుకుందామా.................................................................................51

బాలవాహిని ...........................................................................................................54

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | కో-ఆర్డినేటర్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | ప్రసాద్ రాంబొట్ల |

# సంపాదకీయం

ప్లవనామ నూతన సంవత్సర శుభాకాంక్షలతో ఏప్రిల్ మాసం తెలుగువాహిని పాఠకులకు పత్రిక అందచేస్తున్నాము. చైత్రమాసం అనగానే కోకిలమ్మ కూకూ రాగాలు, వేపపూత, లేలేత మామిడి, షడ్రుచులతో ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం తెలుగువారి మదిలో మెదిలే దృశ్యాలు. కొంతకాలం కోవిడ్ వైరల్ కారణంగా కలిగిన విరామానంతరం, సిడ్నీ తెలుగు అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం, ఉపవర్గ సభ్యులను ఉత్తేజపరుస్తూ ఉత్సాహంగా ఉగాది వేడుకలు సభా ప్రాంగణంలో జరుపనున్నారు. తెలుగువారందరూ సరిహద్దు దాటి భారతదేశం వెళ్ళలేనందున ఈ ఉగాది వేదిక మిత్రులను కలుసుకోబోయే ఆనందాల ఆగమన స్వాగతగీతిక కాగలదని ఆకాంక్ష.

మామిడికాయను ఇష్టపడని తెలుగువారుండరు అంటే అతిశయోక్తి కాదు కదా. ఆ మాటకి వస్తే మ్యాంగో ఈస్ ప్రైడ్ ఫ్రూట్ ఆఫ్ ఇండియా అంటూ యావత్ భారత దేశానికే ఒక గర్వఫలంగా ఒక హోదాని ఇచ్చేసారు. కాయ, పండు రెండూ రుచిలో కడు అమోఘం కదా. వాహిని ముఖచిత్రంగా నోరూరించే మామిడికాయలను మీ ముందుంచాము.

ప్రస్తుతం భారతదేశం కరోనాబారిన పడుతున్న వారి సంఖ్య అధికమవుతోంది. వ్యాక్సిన్ వచ్చింది కదా అన్న ధీమా కూడా మృగ్యమైపోతోంది. బాధాతప్త హృదయులకు ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని వేడుతూ, ప్రపంచం మొత్తం కరోనా పీడ విరగడవ్వాలని ఆకాంక్షిస్తూ.......

**మీ శ్రేయోభిలాషి**

**విజయ గొల్లపూడి**

**0438293687**

**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


వైస్ ప్రెసిడెంట్: మోహన్ కుమార్ పరసు
0419 219 526


సెక్రెటరీ: : అపర్ణ సుసర్ల
0424 558 371


ట్రెసరర్: హరిబాబు కొల్లూరి
0425 291 032


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: కామేశ్వరి ఉడత
0424 937 166


కమిటీ మెంబర్: ప్రసూన కంభంమెట్టు
0405 445 662

## సబ్ కమిటీలు


తెలుగు వాణి కన్వీనర్ :
రాజా తల్లాప్రగడ
0422 953 668


తెలుగు వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు బడి కోఆర్డినేటర్
రావు పెద్దాడ 0456 226 000


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0424 558 371


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## ఆఫీసర్స్


మూర్తి పోతుకూచి-రిటర్నింగ్ ఆఫీసర్


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Members,

Executive Committee (EC) are working towards our flagship 2021 Ugadi Event. The event will be held at Roselea Community Hall on Sunday 18 April 2021. Due to Covid restrictions the hall capacity is limited to 200 members only. As a result, the Ugadi event will be restricted to Life Members Only. The event will be a ticketed event and tickets can be purchased online or transferred to STA bank account by contacting EC. There will be no ticket sales at the venue on the event date. Entry to the event is strictly through purchase of tickets.

Executive Committee has decided to felicitate children of Life Members who have completed HSC in 2020. Please email HSC 2020 Student details to Secretary@sydneytelugu.org by 2 April 2021. The students will be felicitated on Sunday 18 April 2021 as part of our Ugadi Vedukalu.

The EC has been working closely with sub-committees and the summary of activities are shared below:

- New Telugu Language School is now open in RingRose Public School. Telugu Badi has commenced Term1 on 31 Jan 2021 with face-to-face classes in Kellyville (Beaumont Primary School), Quakers Hill (Hambleton Primary School), Eastwood (Eastwood Primary School) and Strathfield South Primary School. Online classes are also available.

- Telugu Vani Sub-Committee and EC organised a picnic for all broadcasters on 21 Feb 2021 at Rhodes Park. Picnic lunch was organised by Alevelu family.

- Telugu Seniors Group is organising a discussion on "Housing for Retirement"on 1 May 2021.

- Vanitha Mandali is organising NSW Cancer council fundraising event as Royal STA Tea Member. The event is held on 23 May 2021.

2021 Ugadi Vedukalu event program sheet is being finalised. Please encourage your children especially Youth ages 18 years and above to participate in the Ugadi event.

We are grateful to all our sponsors for the continued support during these pandemic times and looking forward to the same support in future.

Best Regards,
Aparna Susarla,
Secretary Sydney Telugu Association.

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



**అథ ద్వితీయోధ్యాయః - సాంఖ్యయోగః**

(రెండవ అధ్యాయము - సాంఖ్యయోగము)

31.

స్వధర్మమపి చావేక్ష్య న వికంపితుమర్హసి |

ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే || 31 ||

చ = ఇంకను

స్వధర్మం = (నీ) స్వధర్మమును

అవేక్ష్య = చూచి

అపి = ఐనను

వికంపితుమ్ = చలించుటకు (భయపడుటకు)

న, అర్హసి = అర్హుడవు కావు. (భయము నొందకు)

హి = ఏలనన

క్షత్రియస్య = క్షత్రియునకు

ధర్మ్యాత్ = ధర్మయుక్తమైన

యుద్ధాత్ = యుద్ధము కంటె

అన్యత్ = వేరొకటి

శ్రేయః = శ్రేయస్కరమైనది

న విద్యతే = ఉండదు.

అంతేగాక స్వధర్మమును బట్టియు నీవు భయము నొందనక్కరలేదు. ఏలననగా క్షత్రియునకు ధర్మయుద్ధమునకు మించినట్టి శ్రేయస్కరమైన కర్తవ్యము మఱియొకటి ఏదియును లేదు.

అర్జునా! నీవు స్వధర్మాన్ని నిర్వర్తించబోతున్నావు. ధర్మయుద్ధమే చెయ్యబోతున్నావు. శ్రేయస్కరమైన కర్తవ్యాన్ని నిర్వర్తించబోతున్నావు. ఇంక సందేహించకు.

32.

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ |

సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధమీదృశమ్ || 32 ||

పార్థ = అర్జునా!

యద్రుచ్ఛయా = సంకల్పము లేకుండ

ఉపపన్నమ్ = ప్రాప్తించినట్టిదియును

అపావృతమ్ = తెఱవబడిన

స్వర్గద్వారమ్ = స్వర్గద్వార (రూపమై) నట్టిదియు

ఈదృశమ్ యుద్ధమ్ = ఇట్టి యుద్ధమును

సుఖినః = అదృష్టవంతులైన

క్షత్రియాః = క్షత్రియులు మాత్రమే

లభంతే = పొందుదురు.

ఓ అర్జునా! యాదృచ్ఛికముగా, అనగా నీ సంకల్పము లేకుండ తటస్థించిన ఇట్టి యుద్ధము అదృష్టవంతులైన క్షత్రియులకే లభించును. ఇది స్వర్గమునకు తెఱచిన ద్వారము వంటిది.

ప్రయత్నరహితముగ సంప్రాప్తించినట్టిది, భీష్మద్రోణాది మహావీరులను ఎదుర్కొన జేయునట్టిది, కీర్తిరాజ్యలాభదృష్టఫలసాధనమునగు ఈ యుద్ధమును ఏ క్షత్రియులు చేసెదరో వారు యుద్ధమునందు జయమును పొందితిరా, అనాయాసముగ యశస్సును, రాజ్యమును పొందెదరు. పరాజయమును పొందితిరా, శీఘ్రమే స్వర్గమును బొందెదరు. అందువలన రెండు విధములను సుఖవంతులే యగుదురు.

క్రతువు, యుద్ధము స్వర్గప్రాప్త సాధనములు. క్రతువు వలన కాలాంతరమున దేహాంతరముచే స్వర్గప్రాప్తి లభించును. కాని ధర్మయుద్ధమున వీరమరణము పొందినచో తత్క్షణమే స్వర్గప్రాప్తి కలుగును.

శ్రీకృష్ణుడు అర్జునుని పార్థ అని సంబోధించినాడు. యుద్ధమునకు ముందు హస్తినాపురములో వున్న పృథ (కుంతీదేవి) శ్రీకృష్ణుని ద్వారా అర్జునునికి క్షాత్రధర్మ నిర్వహణమును గూర్చి సందేశము పంపినది. 'నాయనా అర్జునా! దేనికోసం క్షత్రియమాతనైన నేను నీవంటి వీరుడిని కన్నానో, అటువంటి సమయం ఇప్పుడు ఆసన్నమైనది.' అని ఆ సందేశంలోని సారాంశం. అది గుర్తు చేయడానికే పృథ యొక్క కుమారుడైన పార్థా అని సంబోధించడం జరిగింది.

రణరంగంలో చేసే ధర్మయుద్ధం వలన క్షత్రియుడు స్వర్గప్రాప్తికి అర్హత సంపాదించుకుంటాడు. అది బాహ్యయుద్ధం. కామక్రోధాదులతో, రాగద్వేషాలతో, దుష్టవాసనలతో జరిపే యుద్ధంలో గెలుపొందిన జీవుడు మోక్షప్రాప్తికి అర్హతను సంపాదించుకుంటాడు. అది అంతర్యుద్ధం.

33.

అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి |

తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి || 33 ||

అథ చేత్ = ఐనను ఒకవేళ

త్వమ్ = నీవు

ఇమమ్ = ఈ (ఇట్టి)

ధర్మ్యమ్ = ధర్మబద్ధమైన

సంగ్రామమ్ = యుద్ధమును

న కరిష్యసి = చేయనిచో

తతః = పిమ్మట

స్వధర్మమ్ చ = స్వధర్మమును

కీర్తిమ్ = కీర్తిని

హిత్వా = పోగొట్టుకుని

పాపమ్ = పాపమునే

అవాప్స్యసి = పొందెదవు.

అర్జునా! ఈ యుద్ధము నీకు ధర్మబద్ధము. ఒకవేళ నీవు దీనిని ఆచరింపకున్నచో నీ స్వధర్మము నుండి పారిపోయిన వాడవు అగుదువు. దానివలన కీర్తిని కోల్పోవుదువు. పైగా నీవు పాపము చేసినవాడవు అగుదువు.

'న కాంక్షే విజయం కృష్ణ' ,'అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే' అని ఇదివరకే అర్జునుడు శ్రీకృష్ణుడితో అన్నాడు. నాకు యుద్ధంలో విజయాన్ని పొందాలని గాని, రాజ్యం పొందాలని గాని, ఐహికమైన భోగభాగ్యాదుల మీద గాని కోరిక లేదు.' అని అర్జునుడు చెప్పడం వలన, 'అథ చేత్త్వమిమం ధర్మ్యం' - నీకు యుద్ధం చెయ్యాలనే కోరిక లేకపోయినా, యుద్ధం చెయ్యకపోయినట్లయితే నీ స్వధర్మమైన క్షత్రియధర్మాన్ని నువ్వు నిర్వర్తించనందువలన నీకు పాపం కలుగుతుంది సుమా అని శ్రీకృష్ణుడు హెచ్చరిస్తున్నాడు.

'న కూటై రాయుధైర్హన్యాద్యుధ్యమానో రణే రిపూన్ | న కర్ణిభిర్నాపి దిగ్దై ర్నాగ్ని జ్వలిత తేజసైః || న చ హన్యాత్ స్థలారూఢం న క్లీబం, న కృతాంజలిమ్ న ముక్తకేశం, నా సీనం, న తవాస్మీతి వాదినం || న సుప్తం, నవిసన్నాహం, న నగ్నం న నిరాయుధం || నా యుద్ధ్యమానం, పశ్యన్తం, న పరేణ సమాగతమ్ || నాయుధవ్యసన ప్రాప్తం, నార్తం, నాతిపరీక్షితం | న భీతం, న పరావృతం, సతాం ధర్మమనుస్మరన్' అని మనువు చెప్పియున్నాడు.

యుద్ధమునందు శత్రువులను కూటాయుధముల చేతను, శల్యవేధ్యాయుధముల చేతను, విషాదులచే పూయబడిన యాయుధముల చేతను, అగ్నిచే ప్రజ్వలింపబడిన తేజస్సు కల యాయుధముల చేతను చంపకూడదు. మఱియు మెట్టప్రదేశము నధిష్ఠించిన వానిని, నపుంసకుని, దోసిలి యొగ్గిన వానిని, ముక్తకేశుని, కూర్చుండియుండిన వానిని, నీవాడనని పలుకుచున్న వానిని, నిద్రించుచున్న వానిని, యుద్ధసన్నాహము లేనివానిని, దిగంబరుని, ఆయుధము లేనివానిని, యుద్ధము చేయనివానిని, యుద్ధము చూచుచున్న వానిని, మరొక శత్రువుతో కలుసుకొనిన వానిని, ఆర్తుని, మిక్కిలి దెబ్బలు తినినవానిని, భయగ్రస్తుని, యుద్ధమునుండి పరావృత్తుని చంపరాదు. కావున సత్పురుషుడు ధర్మము నతిక్రమించి యుద్ధము చేసినచో పాపి యగును. కాని నీవు ధర్మయుద్ధము చేయబోవుచున్నావు. నీవు శత్రువులచే యుద్ధమున కాహూతుడవై, సద్ధర్మోపేతమగు యుద్ధమును చేయనిచో (అనగా ధర్మము వలన గాని, లోకము వలన గాని భీతుడవై పరావృత్తుడవగుచో) 'నిర్జిత్య పరసైన్యాని క్షితిం ధర్మేణ పాలయేత్' అను శాస్త్రవిహితమగు యుద్ధమును జేయకుండిన స్వధర్మమును విడిచి మహాదేవసమాగమ నిమిత్తమగు కీర్తిని వదిలి 'న నివర్తేత సంగ్రామాత్' అనగా సంగ్రామము నుండి క్షత్రియుడు మరలకూడదు అన్న నియమమును పాటింపక పాపియగుదువు.

34.
అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేஉవ్యయామ్ |

సంభావితస్య చాకీర్తిః మరణాదతిరిచ్యతే || 34 ||

చ = మఱియు

భూతాని = సమస్త జనులు

తే = నీయొక్క

అవ్యయామ్ = కలకాలము నిలచియుండు

అకీర్తిమ్, అపి = అపకీర్తిని గూర్చియు

కథయిష్యంతి = చెప్పుకొందురు

చ = మఱియు

సంభావితస్య = మాన్యుడైనవానికి

అకీర్తిః = అపకీర్తి

మరణాత్ = మరణము కంటెను

అతిరిచ్యతే = అధిక (బాధాకర) మైనది.

లోకులెల్లరు బహుకాలము వఱకును నీ అపకీర్తిని గూర్చి చెప్పుకొందురు. మాన్యుడైన పురుషునకు అపకీర్తి మరణము కంటెను బాధాకరమైనది.

35.
భయాద్రణాదుపరతం మంస్యంతే త్వాం మహారథాః |

యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ || 35 ||

చ = మఱియు

యేషామ్ = ఎవరి దృష్టిలో

త్వమ్ = నీవు

బహుమతః = (శౌర్యధైర్యాది బహుగుణములు కలవాడగుటచే) మిక్కిలి మాన్యుడవు

భూత్వా = అయి (వుంటివో)

లాఘవమ్ = (ఇప్పుడు) చులకన

యాస్యసి = అయ్యెదవు.

మహారథాః = ఆ మహారథులు

త్వామ్ = నిన్ను

భయాత్ = భయము వలన

రణాత్ = యుద్ధమునుండి

ఉపరతమ్ = పాఱిపోయినవానినిగా

మంస్యంతే = తలంతురు.

ఈ మహారథుల దృష్టిలో ఇప్పుడు నీవు మిక్కిలి మాన్యుడవు. యుద్ధవిముఖుడవైనచో వీరి దృష్టిలో నీవు ఎంతో చులకన అయ్యెదవు. అంతేగాక నీవు పిరికివాడవై యుద్ధమునుండి పారిపోయినట్లు వీరు భావింతురు.

'భయద్రాణాదుపరతాం' = అర్జునా! నీవు పరమ దయార్ధ్రహృదయుడగుట వలన యుద్ధము నుండి వైదొలగితివని అందరూ నిన్ను స్తుతింతురని అనుకొనుచుంటివేమో, అది భ్రమ. అర్జునుడు కర్ణాదుల వలన జడిసి యుద్ధమునుండి పాఱిపోయిన పిరికిపంద అని నిన్ను నిందింతురు సుమా!

ఓం నమో భగవతే వాసుదేవాయ!

❖❖❖❖❖




❖❖❖❖❖

# పావనా - పవన సూన

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



పావనా - పవన సూన

పావనా = పవన సూనా

నను కావవా

దశరథ తనయుని సేవకు నోచిన

ధీశాలి నను కరుణింపవా

జలధిని దాటుట మేలము నీకట

లక్ష్మణ రక్షణ మూలము నీవట

వాయునందనా - లంఖిణిసూధనా

బంధ విమో చన - నా బాగ్య నిధాన కరుణింపవా

సీతా మాతకు సాంత్వన దాతవు

శ్రీరామునకు ధర్మ బ్రాతవు

రామచంద్రుడే కోరెను సాయము

నేనెంత స్వామి - రజము ప్రాయము కరుణింపవా

❖❖❖❖❖

శ్రీ మహా గణాధిపతయే నమః    శ్రీ రామాయ నమః    శ్రీ గురుభ్యో నమః



# ఋషిపీఠం

ఆధ్వర్యంలో



## శ్రీ వేద గాయత్రి పరిషత్, సిడ్నీ నిర్వహించు

# జయ మంత్ర జప యజ్ఞం

### ఆహ్వాన పత్రిక


హిందువుల ధర్మ పరిరక్షణ కోసం చేస్తున్న ఈ సామూహిక రామ నామ జప యజ్ఞానికి ఇదే మా ఆహ్వానం . దీనిలో ప్రపంచం లో ఉన్న అందరూ హిందువులు పాల్గొన వలసినదిగా మా ప్రార్థన

పూజ్య గురువులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి ఆశ్శీస్సులతో మన ధర్మం కోసం మన సాటి హిందువుల కోసం, మనం అందరం కలసి ప్రతిరోజు కనీసం 108 సార్లు

**"శ్రీరామ జయ రామ జయ జయ రామ"**

అనే రామ నామ మంత్రాన్ని జపం చేసి ఆ జప ఫలితాన్ని ప్లవ నామ సంవత్సర చైత్ర శుక్ల నవమి శ్రీ రామనవమి రోజున ( April 21 2021) సనాతన ధర్మ రక్షణకై శ్రీ రామచంద్రులవారికి ధారపోద్దాము .

**Web** : www.dharmayagna.org
**Registration** : www.dharmayagna.org/register
**Further enquires** : japam@srivedagayathriparishath.com
**Telegram Group** : t.me/dharmayagna


తెలుగు బడి
Telugu Association Inc Sydney
Telugu Language School, Telugu Badi
An initiative of Telugu Association Inc.
Telugu Association Inc.
JOIN
TELUGU BADI
For Enrolment forms visit
Term Starting from
Sunday 31 Jan 2021
www.sydneytelugubadi.org
Email: school@sydneytelugu.org
COVID SAFE PLAN
Telugu School Locations
Strathfield South
Kellyville
Wentworthville
Eastwood
Quakers Hill
Online Classes
TEACH YOUR CHILD TELUGU
SUNDAY CLASSES
10AM-12 PM
NSW Community
Language Certified
Teachers
+150 Students
+6 Locations
Locally Developed New Curricullum
• Early Stage 1
• Early Stage 2
• Level 1
• Level 2
• Level 3
• Co-Curricular Activities
Operated in Association with
• NSW Federation of Community Languages
• NSW Department of Education
• Department of Social Service
Made with PosterMyWall.com

❖❖❖❖❖


Sweet
U T S A V
Sweet UTSAV
When Only The Best Will Do
6/17 Brumby Street, Seven Hills, NSW, 2147 Tel: (02) 8608 7146 Mob: 0450 740 277

❖❖❖❖❖

# తెలుగు వారి సంవత్సరాది ఉగాది- శ్రీరాముల నవరాత్రి శ్రీరామనవమి

- శ్రీమతి. లలిత రాంభట్ల, హైద్రాబాద్





చైత్ర శుద్ధ పాడ్యమి రోజు అభ్యంగన స్నానాంతరం దేవతార్చనతో కొత్త సంవత్సరం పేరు పలకాలని "ధర్మ సింధువు" సూచిస్తోంది అంటే సంవత్సరాదిని వ్యక్తిగతంగా పూజతో స్వాగతించాలని అర్థం. ఏడాది పొడవునా "శ్రీ శార్వరి"గా సంకల్పం చెప్పినవారు "శ్రీ ప్లవ" నామ సంవత్సరం పేరుతో ఆహ్వానించడమే ఉగాదికి శ్రీ కారమవుతుంది. తెలుగువారి ఉగాది కొత్త చిగుళ్లతో అంటే వసంత ఋతువుతో  ఆరంభమై శిశిరం అంటే ఆకులు రాలే కాలంతో ముగుస్తుంది. ఉగాదినే సంస్కృతంలో "యుగాది"గా పిలుస్తారు. ఉగాది ప్రసాదం వేప, బెల్లం తింటే శరీరం వజ్ర సమానమవుతుంది. తీపి, పులుపు, కారం, చెడు, వగరు, ఉప్పు కలిపి ఆరు రుచులతో ఉగాది పచ్చడి తయారు చేస్తారు. కొత్త బెల్లం జీర్ణశక్తిని పెంచుతుంది, మనలో పెరిగిన వాతాన్ని చింతపండు పోగడుతుంది. మిరియాల పొడికి శ్లేష్మాన్ని నియంత్రించే గుణం ఉంది. అది శరీరంలో చేరిన దుష్ట క్రిముల్ని నాశనం చేస్తుంది. వసంతకాలంలో లభించే పండు మామిడి, ఇది కాయ రూపంలో ఉన్నప్పుడూ కొంత వగరుగా ఉంటుంది, నోటిలో లాలజలాన్ని పుట్టించి జీర్ణక్రియకు తోడ్పడుతుంది. శరీరంలో కండరాలకు, చర్మానికి బిగువునిచ్చే లక్షణం వేపాకు ఉంది. ఇక చివరిగా ఉప్పు- ఎముకులకు బలాన్ని ఇచ్చి అన్నీ రుచులను ఒకటిగా మార్చి రుచి అనే పదానికి పరిపూర్ణ అర్థాన్ని ఇస్తుంది. వ్యాధులేవీ దరి చేరకుండా తీసుకునే టీకా వంటిది ఉగాది పచ్చడి.

సాయంకాలం పంచాంగ శ్రవణం చేస్తారు పండితులు. శుభ ముహూర్తాలు, ఆర్థిక సమస్య వ్యవహారాల అనుకూల, ప్రతికూల ఫలితాలు, రాశి చక్రాలు, రాశి ఫలితాలు, పండుగలు, గౌరి పంచాంగం, నక్షత్ర ఫలితాలు శ్రవణం చేస్తారు.

ఇక ఉగాది పండుగ రోజు నుంచి శ్రీరాముల వారి  నవ రాత్రులు ప్రారంభం అవుతాయి. శ్రీరామనవిమినాడు పుట్టిన రోజయితే పెళ్లి ఎందుకు చేస్తున్నాము?

శ్రీరామవమి రామచంద్రమూర్తి పుట్టినరోజున మన పెద్దలు రామచంద్రమూర్తి కళ్యాణం చేసే సంప్రదాయాన్ని పెట్టారు ఎందుకంటే, పుట్టిన రోజు, పెళ్లి రోజు ఒకే రోజున అయ్యిందేమో అనుకుందామా అంటే ఆవిధమైన దాఖలా రామాయణంలో ఎక్కడ కనబడలేదు. మరి ఈ సంప్రదాయం మనకేలా వచ్చింది?

శ్రీరామనవమి నాడు కళ్యాణం చేయడం వెనుకగల పరమర్థాన్ని, రామతత్వాన్ని సోదాహరణంగా తెలుసుకుందాం. 24వ మహాయుగంలో త్రేతాయుగంలో ఇప్పటికి సుమారు కోటి నలభైఎనిమిది లక్షల సంవత్సరాలకు పూర్వం విళంబినామ సంవత్సర చైత్ర శుక్ల నవమి నాడు పునర్వసు నక్షత్రంలో జన్మించాడు రామచంద్రమూర్తి, అయితే ఆయన వివాహం

ఉత్తరఫల్గుణి నక్షత్రలో జరగడంవల్ల సీతారముల్ని విడిగా పూజించకూడదని ఒక సంప్రదాయముంది. శ్రీ కృష్ణ భగవానుణ్ణి సతీసమేతంగా పూజించలంటే పదహారువేల ఎనిమిది మందిలో ఎవరితో ఆయనను పూజించలన్నది మనకు సంకటమే అని పెద్దలు చమక్కరించారు. ఇది ఒక్క రామచంద్రుడికి, అర్ధనారీశ్వరుడైన పరమ శివుడికే చెల్లింది. శివవిష్ణువులకు భేదంలేని దివ్యతత్వం రామతత్వం. రాముడు సాక్షాత్తు శివస్వరూపుడే, అందుకే నందీశ్వరునిగా ఆంజనేయస్వామి ఉంటాడు.

లోకంలో మగవారి పేరు సీతారామయ్య, సీతాపతి, ఆడవారి పేరు సీతారామమ్మ, రామసీతా అని ఇలా పేరు పెట్టడంలో కూడా వారిని కలిపే కూడా మనకు అనాదిగా వస్తోంది. సీతమ్మను విడిచి రాముని కోరిన శూర్పణఖ ముక్కు చెవులను పోగొట్టుకుంది. రాముడు వినా సీతను కోరిన రావణుడు లంకా వినాశనానికే కారకుడయ్యాడు, అందువల్ల పార్వతి పరమేశ్వరులుగా వారి కళ్యాణం జరగాలి కదా అందుకే శ్రీరామనవమి నాడు ముందుగా కళ్యాణం జరిపి సీతారాముల్ని అర్చించడం ఆ సంప్రదాయం వెనుకగల పరమార్థం. శ్రీ కృష్ణ పరమాత్మ లీలామానుష విగ్రహుడైతే, రామయ్య మాయమనుష విగ్రహుడు.

❖❖❖❖❖



**శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు**

శ్రీరామ రామ రామేతి

రమే రామే మనోరమే

సహస్రనామ తత్తుల్యం

రామనామ వరాననే

❖❖❖❖❖



Adyar Ananda Bhavan
SWEETS & SNACKS
SYDNEY
A2B
VEG. RESTAURANT
Adyar Ananda Bhavan
Vegetarian Restaurant
Multi Cusine
OUR DELICIOUS FOOD AT YOUR CITY
Adyar Ananda Bhavan brings you exciting vegetarian food, making us a perfect place for dining with family or just a quick bite on the go. Food at our pure vegetarian restaurant is made using the fresh ingredients ensuring that we serve the healthiest food. For serving superior quality food at fair prices, Adyar Ananda Bhavan is reckoned among the best veg restaurants in Chennai and all over India and abroad.
Call Us At
(+02) 9633 2767
ORDER NOW
116 Wigram St
Harris Park
www.a2bsydney.com.au


❖❖❖❖❖



AMARAVATHI
DINE IN • RESTAURANT
Opening Hours
Mon-Sun: 11:00 am – 10:30 pm
Contact Details
AMARAVATHI Harris Park
42 Marion Street, Harris Park NSW 2150
02 8606 2279
AMARAVATHI Wentworthville
Shop 3 / 1-5 Dunmore Street, Wentworthville NSW 2145
02 8606 3333

# అష్టలక్ష్మి కుబేరయంత్రం

-శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

ఆరువందల గజాలున్న స్థలంలో కట్టిన పెద్ద పురాతనమైన ఇల్లు. తండ్రి తరువాత కొడుకు రాఘవయ్యగారు తన భార్య, ఇద్దరమ్మాయిలు, కొడుకుతో వుంటున్నారు. ఓ ప్రైవేటు కంపెనీలో చేసి రిటైర్మెంటు తీసుకున్నారు. ఉన్న రెండెకరాల పొలం అమ్మేసి అతి కష్టం మీద ఎలాగో పెద్దపిల్ల కనకలక్ష్మి పెళ్ళి చేసారు. ఇప్పుడు రెండోపిల్ల లత పెళ్ళి చెయ్యాలి. రాకరాక మంచి సంబంధం వచ్చింది. పది లక్షలు కట్నం అడిగారు. కొడుకు డిగ్రీ చదువుతున్నాడు. పిల్లకి పెళ్ళి చెయ్యాలంటే డబ్బు కావాలి. ఎప్పట్నించో పక్క బిల్డింగులో వుంటున్న బిల్డరు ఇల్లు అమ్మేస్తే అపార్టుమెంటు కట్టి అందులో రెండు ఫ్లాట్లు ఉచితంగా ఇస్తానన్నాడు. బంగారం లాంటి అంత పెద్ద ఇల్లు అమ్మడం ఇష్టం లేకపోయినా, శిథిలావస్థకి చేరుకోబోతున్న ఇల్లు పిల్ల పెళ్ళి కోసం అమ్మక తప్పింది కాదు. అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి అన్నట్లు, అవసరం తనది కాబట్టి వచ్చిన ధరకే అమ్మేసి, చిన్న ఇంట్లో అద్దెకుండి పిల్ల పెళ్ళి చేసాడు. అపార్టుమెంటు పూర్తయ్యాక ఒక ఫ్లాట్లో తనుండి, రెండో ఫ్లాట్ అద్దెకిద్దామనుకున్నాడు. రెండో అల్లుడు కట్నం చాల్లేదంటూ ఆ ఫ్లాట్ దురాక్రమణ చేసి అందులో చేరాడు. చిన్నల్లుడికైతే ఫ్లాట్ ఇచ్చారు, నాకూ వాటా కావాలంటూ పెద్దల్లుడూ గొడవ చేసాడు. ఇదిలా వుండగా మరోపక్క కొడుకు, చదువుకి ఫీజు కట్టలేక పోయేసరికి, చదువు మానేసి ఒక కార్ల కంపెనీలో చిన్న గుమాస్తాగా చేరతాడు. అదివరకు ఇండిపెండెంట్ హౌస్ లో హాయిగా వున్న ఆ కుటుంబానికి ఈ అపార్ట్ మెంట్ లో నీళ్ళకి కరువు. టేంకర్లలో నీళ్ళు కొనుక్కోవాలి. మెయింటెనెన్స్ కి నెలకి వెయ్యి రూపాయలు ఇవ్వాలి. నీళ్ళ టేంకర్లకంటూ మరో వెయ్యి గుంజుతారు. వాడుకోటానికి, తాగటానికి నీళ్లకి కరువున్నా, డ్రైనేజి నీళ్ళకి మాత్రం కరువుండదు. పై ఫ్లోర్ లో వాళ్ళు వాడే నీరంతా లీకయి బాత్ రూంలో వీళ్ళ నెత్తిన పడుతూంటుంది. ఇది చాలదన్నట్లు డ్రైనేజి నీళ్ళు గొట్టాలద్వారా పైకి వీళ్ళ వాటాలోకొచ్చి, పండగని కూడా లేకుండా ఇల్లంతా డ్రైనేజి నీళ్ళతో నిండిపోయింది. వంట చేయడానికి లేదు. అప్పుడు కింద వాచ్ మెన్ భార్యని పిలిచి ఆ మురికి నీళ్ళన్నీ తీయిస్తుంది రాఘవయ్య భార్య సీత. పుండుమీద కారం చల్లినట్లు పక్క ఫ్లాట్ పిల్లలు వీళ్ల గుమ్మం నిండా చెత్త పోస్తారు. వాళ్ళమ్మతో చెబితే పిల్లలకి తప్పని చెప్పకపోగా మీరే మా గుమ్మంలో చెత్త పోస్తున్నారంటూ పెద్దగా దెబ్బలాడుతుంది. ఈ బాధలన్నీ తట్టుకోలేక సీత నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకోబోతుంటే పక్కవాళ్ళ టి.వి.లో వస్తున్న అష్టలక్ష్మి కుబేరయంత్రం ప్రకటన కిటికీలోంచి కనబడింది.

' ఉండండి. కాసేపు ఆలోచించండి. బాధలన్నీ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోబోతున్నారా? ఆ ప్రయత్నాన్ని పక్కన పెట్టి నేను చెప్పేది కాస్త వినండి. మా అష్టలక్ష్మి కుబేరయంత్రం కొంటే, అష్టలక్ష్ములు మీ యింట కొలువు దీరి, అన్ని బాధలూ తొలగిపోయి అష్టైశ్వర్యాలూ సిద్ధిస్తాయి. దీని ధర కేవలం రెండువేల తొమ్మిది వందల తొంభయితొమ్మిది రూపాయలు మాత్రమే. వెంటనే ఆర్డరు చేయండి.'

ఆ ప్రకటన చూసి సీత తన ఆత్మహత్యా ప్రయత్నాన్ని విరమించుకుని ఆ అష్టలక్ష్మి కుబేరయంత్రాన్ని తెప్పించి ధరిస్తుంది.

ఆ మర్నాడు, ' మీ తండ్రిగారు మా నాన్నగారికి అప్పిచ్చి చాలా సాయం చేసారు. మాకు వ్యాపారంలో బాగా లాభాలొచ్చాయి.' అంటూ శేఖరం అనే పెద్ద కార్ల కంపెనీ యజమాని వడ్డీతోసహా బాకీ తీర్చేస్తాడు. ఆ డబ్బుతో ఇండిపెండెంట్ హౌస్ కొనుక్కుని అందులోకి మారతాడు రాఘవయ్య. అపార్ట్ మెంట్ లో వున్న రెండు ఫ్లాట్లు ఇద్దరు కూతుళ్ళకి

ఇస్తాడు. అతడి కొడుకుకి శేఖరం తన కూతుర్నిచ్చి పెళ్ళి చేస్తాడు. అతడ్ని తన కంపెనీకి యజమానిని చేసి విశ్రాంతి తీసుకుంటాడు.

' చూసారా మరి, అష్టలక్ష్మి కుబేరయంత్రం ధరించడం వల్ల సీత కుటుంబ కష్టాలన్నీ ఎలా కడతేరాయో? వాళ్ళకి అష్టైశ్వర్యాలు సిద్ధించి ఆనందంగా వున్నారు. అందుకే మీరూ మీ కష్టాల్నించి బైటపడి సుఖంగా బతకాలంటే ఈ అష్టలక్ష్మి కుబేరయంత్రాన్ని ధరించండి. దీని ధర కేవలం రేండువేల తొమ్మిది వందల తొంభయి తొమ్మిది రూపాయలు మాత్రమే. ఇప్పుడే ఆర్డరు చేస్తే అష్టలక్ష్ములున్న పెండెంట్ ఉచితం. పోస్టేజి మూడువందలు అదనం.' అంటూ ప్రఖ్యాత సినీ కమ్ టి.వి.సీరియల్ సీనియర్ నటి ధనశ్రీ తన మెళ్ళో ధరించిన అష్టలక్ష్మి పెండెంట్ వున్న గొలుసు చూపిస్తూ చెబుతోంది.

****************************

టి.వి.లో అష్టలక్ష్మి కుబేరయంత్రం ప్రకటన చూసి తనూ ఆర్డర్ చేద్దామనుకుంది కావ్య.

ఫోను చేద్దామనుకుంటుండగా తలుపు తోసుకుంటూ దూకుడుగా వచ్చింది పక్కింట్లో వుండే కావ్య స్నేహితురాలు విమల.

' అర్జంటుగా ఓ వెయ్యి రూపాయలుంటే ఇయ్యవే, ఇంటి ఓనరు అద్దె ఒక వెయ్యి పెంచాడు. ఆ వెయ్యి కూడా ఇప్పుడే ఇమ్మని పీక మీద కూర్చున్నాడు. ఆయన ఆఫీసు నించి రాగానే ఇచ్చేస్తాను.'

' తల్లీ, నీకు వెయ్యి రూపాయలిచ్చే ఆర్థిక స్తోమతే వుంటే ఈ కష్టాలనించి గట్టెక్కడానికి అష్టలక్ష్మి కుబేరయంత్రం ఎందుకు తెప్పించుకుంటాను? ఉండు, అష్టలక్ష్మి కుబేరయంత్రం రానీ, నా డబ్బు కష్టాలన్నీ గట్టెక్కుతాయి. అప్పుడు వెయ్యేం ఖర్మ, ఎన్ని వేలైనా ఇస్తా. ఇప్పుడు మాత్రం అడక్కు.'

' అంటే, నేను వెయ్యి రూపాయలడిగిన పాపానికి, అదీ ఓ ఆర్థిక ఇబ్బందిగా భావించి, ఆ టి.వి.లో వచ్చే అష్టలక్ష్మి కుబేరయంత్రం తెప్పించి, దాని మహిమ వల్ల నువ్వో పెద్ద లక్షాధికారిణివో, కోటీశ్వరురాలివో అయిపోయి, అప్పుడు నేనెంత అడిగినా ఇచ్చేస్తావా? నీకీ యంత్రాల, మంత్రాల పిచ్చి తగ్గదా? ఓమూల డబ్బు లేదంటూనే, ఆ టి.వి.లో వచ్చే ప్రకటనల్ని నమ్మి, బోలెడు డబ్బులు తగలేసి అవన్నీ తెప్పిస్తున్నావు. నిన్ను బ్రహ్మదేవుడు కూడా మార్చలేడు.'

' విమలా! మనం అతిసామాన్య మధ్యతరగతి వాళ్ళం. మన బతుకులకి, జీవితాలకి, మన జీతాలకి లంచాలు తీసుకోవడం, అడ్డదార్లు తొక్కి సంపాదించడం ఏవిధంగాను కుదరదు. మనవి ఎదుగూ బొదుగూ లేని బతుకులు. అందుకే మనం గొప్పగా బతకాలని ఆశలు, కోరికలు వుండడం తప్పుకాదు కదా? అందుకే నే చేసేది తప్పంటావా? నేసేం అన్యాయంగా ఎవరి సొమ్మూ తీసుకోటల్లేదు కదా?'

' ఎవరి సొమ్మో తీసుకోవటల్లేదు, సరే, నీ సొమ్ము ఎందుకు పాడు చేసుకోవాలి? జుట్టు పెరగడానికో మందు, సన్నబడటానికో మందు, మోకాళ్ళ నెప్పులకి ఏవో తైలాలు, రుద్రాక్షధారణ చేస్తే సకల శుభాలు కలుగుతాయని, మీ జాతకానికి సరిపడే రాయి ధరిస్తే మంచి జరుగుతుందని, నీ కష్టాలు తీరి భాగ్యవంతురాలివవడానికి అష్టలక్ష్మి కుబేరయంత్రం, ఇవన్నీ మధ్యతరగతివాళ్ళ బలహీనతలని ఆసరాగా తీసుకుని చేసే వ్యాపారాలు. ఇవన్నీ నమ్ముతావా? ఇక ఉదయాన్నే సాక్షాత్కరిస్తారు అన్ని ఛానెళ్ళలో జాతకబ్రహ్మలు. కుంభరాశి వారికి ఎరుపురంగు ధరించమని ఒకరు, నీలం రంగు ధరించమని మరొకరు, ఇలా పదిమంది పదిరకాలు చెబుతారు. ఒక్కరోజు జాతకానికి వాళ్ళు చెప్పే ఆ రంగుబట్టలు ధరించాలా? ఒకవేళ ఆ

రంగువి లేకపోతే వెంటనే షాపుకెళ్ళి కొనుక్కోవాలా? నాకు ఎప్పటికీ తీరని అదో పెద్ద సందేహం.

జుట్టు ఎదగడానికి ఏ ఆయిల్ రాయాలి? ఉన్న జుట్లే కత్తిరించుకుని జుట్లు విరబోసుకోవడం ఇప్పుడు ఫేషన్. మరి ఆ ప్రకటన ఎందుకిస్తారో అర్థం కాదు. సన్నబడటానికి తిండి తగ్గించాలి, వ్యాయామాలు చెయ్యాలి. మందులకి పని చేస్తుందా? మూడువేలు పెట్టి మోకాళ్ల నెప్పులకి ఆయిల్ కొని, కొన్ని రోజులు రాసి మూల పడేస్తారు. వాటికి తగ్గకపోగా ఎంత డబ్బులు వృధా అవుతున్నాయి? మోకాళ్ల నెప్పులుంటే మంచి డాక్టరు దగ్గరకి వెళ్ళాలి గాని ఇలా వ్యాపార ప్రకటనల మీద ఆధారపడడమెందుకు?

ఇహ నీ కష్టాలకి అష్టలక్ష్మి కుబేరయంత్రం ధరిస్తే నీ కష్టాలు తీరిపోతాయా చెప్పు? మనకొచ్చే రాబడిలోనే పొదుపుగా వాడుకోవాలి. పక్కవాళ్ళేదో గొప్పగా వున్నారు, మనమూ అలాగే వుండాలన్న ఆశ వుండకూడదు. ఆ యంత్రం ధరిస్తే కారు కొన్నట్టు, కొడుక్కు ఉద్యోగం వచ్చినట్టు, కష్టాలన్నీ తీరిపోయినట్టు, ధనవంతులైనట్టు ప్రఖ్యాత నటీనటుల చేత చెప్పిస్తారు. నిజంగా అలా జరిగితే మన దేశంలో పేదరికమే వుండదు. అందరూ ఆ యంత్రాలు తెప్పించి కుబేరులవచ్చుగా? అందుకే అవన్నీ నమ్మకు. డబ్బు సంపాదనకి మధ్యతరగతివాళ్ళ బాధలే ఆధారం. నా చిన్నప్పుడు ఎనిమిదో క్లాసు చదువుతున్నా అనుకుంటా, చందమామ పత్రికలో మేజిక్ ఉంగరం అని, అది ధరిస్తే మీ బాధలన్నీ తీరిపోతాయని ప్రకటన వచ్చేది. ఇరవై ఐదు రూపాయలకే రెండు పట్టుచీరలని వ్యాపార ప్రకటన వచ్చేది.'

' ఔను, అవి నేనూ తెప్పించాను.'

' అంటే చిన్నప్పట్నించీ నీకీ పిచ్చి వుందన్నమాట ఏది పడితే అది నమ్మేసి తెప్పించడం! ఏమైంది, ఆ రింగు ధరించావా? పట్టుచీరలు వచ్చాయా?'

' ఇరవైరూపాయలకి ఓ రాగిరింగు పంపాడు. అది నా వేలుకి బాగా వదులైంది. కష్టపడి దారం చుట్టి ధరించా. ఎన్నాళ్లకీ ఏం జరగలేదు. పైగా ఆ లూజు రింగుతో నానా అవస్థా పడేదాన్ని. ఇంక విసుగేసి మూల పడేసా.'

' మరి చీరలు?'

' అవేం పట్టుచీరలు కాదు. కాళ్లకి దెబ్బ తగిలితే గాజుగుడ్డ కడతారుగా? అచ్చం అలాగే వున్నాయి దోమతెరల్లాగ ఆ చీరలు.'

' మరెందుకు తెలిసి తెలిసి టి.వి.లో వచ్చే ప్రకటనలు నమ్మి అన్నీ తెప్పిస్తావు?'

' అందరూ తెప్పిస్తూంటేనే కదా, వాళ్ళు ఆ ప్రకటనలు పదే పదే వేస్తారు?'

' వాళ్ళూ నీలాంటి పిచ్చివాళ్ళే కాబట్టి. మీలాంటి వాళ్ళకోసమే ఆ వ్యాపారప్రకటనలు. ఎవరూ కొనకపోతే వాళ్ళూ అమ్మరుకదా? సరే, నే వస్తా. ఇంటి ఓనరుకేదో సమాధానం చెప్పి పంపించాలి.'

' ఏయ్ విమలా, ఆగు. వెయ్యిరూపాయలు ఇమ్మన్నావుగా?'

' లేవన్నావుగా?'

' అష్టలక్ష్మి కుబేరయంత్రం తెప్పించవద్దన్నావుగా? ఆ డబ్బే నీకు ఇస్తున్నాను.'

' చాలా చాలా థాంక్స్. నా మాట పాటించినందుకు. సాయంత్రానికల్లా నీ డబ్బు తిరిగి ఇచ్చేస్తాలే.' అంటూ వెళిపోయింది విమల.

ఒక టి.వి.ఛానెల్లో ధర్మసందేహాలు కార్యక్రమం వస్తుంటే వెంటనే ఫోన్ చేసింది.

' కృష్ణమూర్తిగారికి, రాఘవాచారి గారికి నమస్కారమండీ. నేను గుంటూరు నించి మాట్లాడుతున్నాను. నాపేరు కావ్యండీ.'

' దివ్యంగా వుంది మీ పేరు. అమ్మా, చెప్పండి మీ సమస్య.'

' ఏం లేదండీ. ఇప్పుడు టి.వి. ఛానెళ్ళలో అష్టలక్ష్మి కుబేరయంత్రం ధరిస్తే మీ ఆర్థిక ఇబ్బందులన్నీ తీరిపోతాయి. మీ కష్టాలు, మీ సమస్యలన్నీ తీరిపోయి మీరు చాలా సుఖంగా వుంటారు అంటూ ప్రకటనలొస్తున్నాయి. ఆ అష్టలక్ష్మి కుబేరయంత్రం ధరిస్తే నిజంగా ఆర్థిక ఇబ్బందులుండవంటారా?'

' అమ్మా, మీరు చాలా మంచి ప్రశ్న వేసారు. కాని ఈ ప్రశ్న ధర్మసందేహాలు కార్యక్రమానికి వేయవలసిన ప్రశ్న కాదు. ఇలాంటివి నేను చెప్పకూడదు. ఐనా అడిగారు కాబట్టి చెబుతున్నాను. ఇప్పుడు అనేక న్యూస్ పేపర్లు, అనేక పత్రికలు వస్తున్నాయి. అన్నీ మీరు కొనరు కదా? మీకిష్టమైనదేదో, మీ స్వభావానికి నచ్చింది తీసుకుంటారు. ముఖ్యమంత్రియినా, ప్రధాన మంత్రియినా అన్ని పేపర్లలో ఒక పేరే వుంటుందిగా? ఎక్కడో యాక్సిడెంట్లయినా, బాంబు పేలుళ్ళు జరిగినా అన్ని పేపర్లలోనూ ఆ వార్తలు వస్తాయి. కాని రాసే విధానం తేడాగా వుంటుంది.'

అలాగే టి.వి.ఛానెళ్ళలో కూడా ఎన్నో వ్యాపార ప్రకటనలొస్తుంటాయి. మోకాళ్ళ నెప్పులకి ఆయిలు రాస్తే నెప్పులు తగ్గిపోయి త్వర త్వరగా మెట్లెక్కేయడం చూపిస్తారు. డాక్టర్ల దగ్గరకెళితే ఆపరేషన్ చెయ్యాలంటారు. దానికి ఐదులక్షలు ఖర్చు. అది భరించే తాహతు లేక మూడువేలు పెట్టి ఆయిలు తెప్పిస్తారు. సన్నబడాలనుకునే వాళ్ళు, లావుగా అవాలనుకునే వాళ్ళు ఏ టీయో తెప్పిస్తారు. జుట్టు పెరగడానికి ఏదో ఆయిలు కొనమంటే అదీ తెప్పిస్తారు. ఇవన్నీ పని చేస్తున్నాయా చెప్పండి? నేతిబీరకాయ లాంటివే ఆ ప్రకటనలన్నీ. శరీరం బరువు ఎక్కువైతే కొవ్వు తీయించుకుని స్లిమ్ గా తయారవాలని ఆపరేషన్ చేయించుకుంటున్నారు. అందువల్ల ప్రాణాలే పోతున్నాయి.

మునపటికీ ఇప్పటికీ జీవన విధానం, ఆహార నియమాల్లో మార్పులొచ్చాయి. ఆడంబరాలూ ఎక్కువయాయి. నియమాలేవీ పాటించని, క్రమపద్ధతి లేని ఈ అక్రమ జీవన విధానం వల్ల అనేక రోగాలు కొనితెచ్చుకుని సమస్యల్లో చిక్కుకుంటున్నారు. ఈ బలహీనతల్ని ఆసరా చేసుకునే, మీ అవసరాలు వాళ్ళు గమనించి, ఎన్నో కనిపెట్టి, వ్యాపార ప్రకటనలు గుప్పిస్తున్నారు.

ఇంక అష్టలక్ష్మి కుబేరయంత్రం కొనవచ్చా అని అడిగారు. ఇదీ అంతే. లక్ష్మీదేవి అంటే ధనాన్నిస్తుంది. కుబేరుడు ధనవంతుడు అని మీరూ చిన్నప్పుడు చదువుకునే వుంటారు. టి.వి.లో చూపించినట్లుగా లక్ష్మీదేవి చేతులోంచి డబ్బు నాణాలేం రాలవు. దేవుడి పేరు చెప్పి ఇలాంటి ప్రకటనలొస్తుంటాయి.

హాయిగా వున్నంతలో పొదుపు చేసుకుంటూ తృప్తిగా జీవించండి. పక్కవాళ్లకి డబ్బుంది, మేడ వుంది, మనకి లేదే అని మనసు పాడు చేసుకుని ఆలోచనలు పెట్టుకోకండి. అనారోగ్యం వస్తే మంచి వైద్యం చేయించుకోండి. లావుగా వుంటే కొవ్వు తీయించుకుని కష్టాలని కొనితెచ్చుకోవద్దు. వేళకి మితంగా పౌష్టికాహారం తీసుకోండి.వ్యాయామాలు చెయ్యండి. చూసిన ప్రతీదీ నమ్మకండి. మనకి ముఖ్య శత్రువులు బద్ధకం, అత్యాశ, వృధా కాలయాపన. ఇవన్నీ విడిచి హాయిగా జీవించండి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు మన పూర్వులు.'

కావ్య టి.వి. కట్టేసింది. ఇంచుమించు విమల చెప్పినవే ఈయనా చెప్పారు. మొహం చల్లటినీళ్ళతో కడుక్కుని, ఆలోచనలన్నీ పక్కకి పెట్టి కాసేపు పడుకుందామనుకుంటుండగా కాలింగ్ బెల్ విని తలుపు తీసింది.

ఆఫీసు నించి భర్త, స్కూలు నించి పదకొండేళ్ల సుపుత్రుడు మధు, ఎనిమిదేళ్ళ కూతురు రమ్య వచ్చారు.

భర్త సంతోషంగా ఒక అష్టలక్ష్ముల లాకెట్టున్న గొలుసు కావ్య మెడలో వేసాడు. వింతగా చూస్తోంది కావ్య.

' కావ్యా! నీకు సర్ ప్రైజ్ ఇద్దామని ముందుగా చెప్పలేదు. ఎప్పట్నించో టి.వి.లో చూసి అష్టలక్ష్మి కుబేరయంత్రం తెప్పించాలనుకుంటున్నావుగా? ఇదిగో, ఈ అష్టలక్ష్మి కుబేరయంత్రం పూజలో పెట్టు.'

' ఐతే అమ్మా, ఈ అష్టలక్ష్మి కుబేరయంత్రం కొన్నారు. నేను టెన్త్ ఫస్టుక్లాసులో పేసవుతా. డాడీ కారు కొనేస్తారు.' పుత్రోవాచ.

' మమ్మీ! నాకోప్పది పట్టులంగాలు, గాగ్రా చోళీలో పది కొను. ఒక బంగారం నెక్కిలీసు కొను. మా ఫ్రెండ్సందరికీ వున్నాయి. నాకే లేదు.' పుత్రికోవాచ.

' పక్కింటి ఆంటీ వాళ్ళ బిల్డింగ్ కన్న పెద్ద బిల్డింగ్ కడదాం' మళ్ళీ సుపుత్రుడు.

' ఇంక మన కష్టాలన్నీ తీరిపోయి సుఖంగా వుందాం కావ్యా!' భర్తోవాచ.

కావ్య బుర్రంతా మళ్ళీ ఖరాబయిపోయింది !!!

❖❖❖❖❖



## Sydney Telugu Seniors Event

Sydney Telugu Seniors, a sub-committee of our Telugu Association (STA) has been organising targeted events on health, nutrition, age care, legal, estate planning and finance for our senior members since 2016. In addition to these information events, many members, wanted some initiatives with regard to the retiring and/or aged care homes for Telugus in NSW. Though we all have agreed on the need and its significance, earlier discussions were inconclusive. Given the financial implications, challenges of reaching a critical mass to start an initiative, lack of experience and expertise among the members, and uncertainties associated with such an issue, our progress was minimal and tentative. In the past one year, several members have been raising this issue with me and expressed their desire to share the information and/or ideas they have if a common forum is organised. It is also more than one year since we had any event for seniors (due to COVID related challenges). We therefore have decided to schedule an event on Saturday, 1 May 2021.

The objective of this event is to seek inputs from our members and experts in the field, develop/canvas ideas and options, evaluate them and decide on a course of action(s) as a group. I therefore urge you to contact me by sending your RSVPs on or before Saturday, 24 April 2021, 4 PM to 8 PM. The venue is North Rocks Senior Citizens Centre, Corner of North Rocks Road and Farnell Avenue (behind Don Moore Community Centre), North Rocks, NSW-2151

You can potentially contribute in any of the following ways:

- Share your ideas, knowledge and expertise
- Share the information that you have already gathered either for your family members and/or for others
- Share the experience, information, pros and cons, and process of making a family member or a person known to you as a resident in a retiring home/aged care facility
- Share your perspective by active participation in the discussion

I am planning to organise a panel discussion with a group of experienced members and experts, and/or small group discussions depending upon the interest from members. Further I will endeavour to organise a presentation/talk by a representative of one of the retiring/aged care homes and/or an advisory organization for seniors. The objective is to arrive at some consensus strategy and take this important and complex issue forward and hopefully into some concrete actions and plans.

We really appreciate your attendance and participation in this event. Please send me to the following email address before Saturday 24 April 2021. A light dinner will be served on the day.

Thank you

Dr Ravi Seethamraju

Coordinator - Sydney Telugu Seniors

Public Officer, Telugu Association Inc

publicofficer@sydneytelugu.org


Telugu Association Inc
Sydney Australia
Telugu Association Inc
TELUGU SENIOR'S SUB-COMMITTEE
Join Us
SENIOR HOUSING
Discussion Session
1 MAY 2021
FROM 4PM TO 8PM
North Rocks Senior Citizens Centre
Farnell Avenue
North Rocks, NSW-2151
Light dinner served
RSVP BY : 24 APRIL 2021
DR RAVI SEETHAMRAJU
COORDINATOR - SYDNEY TELUGU SENIORS
PUBLIC OFFICER, TELUGU ASSOCIATION INC
PUBLICOFFICER@SYDNEYTELUGU.ORG
EVENT ORGANISERS
Telugu Senior's Team
SIVA PRASAD CHAVALI 0413 233 447
PRASUNA KAMBHAMMETTU 0405 445 662
JAYA SEETHAMRAJU 0404 470 299
PARVATHI ALAVELU 0450 381 786
STA EXECUTIVE TEAM
EC@SYDNEYTELUGU.ORG

# గాజర్ హల్వా

-శ్రీమతి కమల పరచ, కాలిఫోర్నియా

పదండి 1969 ,పూణే కు.

అప్పటికి మా కొత్తకాపురం మొదలై కొన్ని నెలలే అయింది. నేను మా ఏమండీ గారి ఆధ్వర్యములో వంట నేర్చుకుంటున్నాననే భ్రమలో మా ఏమండీ ఉన్నరోజులవి. మా ఏమండీ మిలిట్రీ ఇంజనీరింగ్ కాలేజ్ లో కోర్స్ చేస్తుంటే నేను వాడియా కాలేజ్ లో బి.యే ఫస్ట్ ఇయర్ లో చేరాను.ఇద్దరమూ ఉదయమే 8 గంటలకల్లా కాలేజీలకు వెళ్ళిపోయేవాళ్లం. మళ్ళీ ఒంటిగంటకల్లా వచ్చేసేవాళ్ళము. వచ్చాకా వంట చేసుకోవచ్చు, కుక్కర్ లో అన్నం, పప్పు ఎంతలో వుడుకుతాయి, రాగానే వండుకుంటే వేడిగా తినొచ్చు అనే మా ఏమండీ గారి అభిప్రాయంతో ఏకీభవించి కాలేజీ నుంచి వచ్చాక వంట మొదలు పెట్టేదాన్ని. పెళ్లైన కొత్తగదా మొగుడి మాట జవదాటకూడదు అనుకునే అమాయకపు అమ్మాయిని మరి. మా అత్తగారు ఇంట్లోకి రాకూడని మూడు రోజులు మా ఏమండీనే వండేవారట. ఆ అనుభవం తో నా వెనక చేరి, ఇంకాస్త ఉప్పేయ్, కొంచం నీళ్ళు పోయ్ అంటూ సలహాలిస్తూ, ఆ తరువాత తినలేక ఇంత ఉప్పేసావేమిటి? నేను చెప్పినట్లు చేయలేదు అని గొణుగుతూ వుండేవారు. కాని ఇప్పటికీ వినేవాళ్ళుంటే మా ఆవిడకి నేనే వంట నేర్పాను అంటూ ఎంత సేపైనా చెపుతారులెండి. ఏం నేర్పారండీ అంటే ఆమ్లెట్ నేర్పానా? టీ పెట్టటము నేర్పానా అంటూ లిస్ట్ మొదలుపెడుతారు. తమ గొప్పలు తాము చెప్పుకోవడం ఎవరికి మాత్రం ఇష్టముండదు. చెప్పొద్దు. ఆ ఆమ్లెట్ కొసం ఎంత గోలని ? (అసలు అది తినేదెవరు ఆయన తప్ప) అయినా ఈ అబ్బాయిలకి అమ్మ వెనుకెనకే తిరుగుతూ, కొద్దో గొప్పో వంట నేర్చేసుకొవటం ఏమి పాడు అలవాటో? ఆ తరువాత వాళ్ల భార్యల పాట్లు భగవంతుడికే తెలుసు. ప్రతీదాంట్లో వేలెట్టి తప్పులు ఎత్తి చూపిస్తారు. ఏ యింటి కథ చూసినా ఇంతే కదా!

ఇంతలో ఇద్దరికీ సెలవలొచ్చాయి. హైదరాబాద్ వెళ్ళటానికి టికెట్స్ బుక్ చేసుకున్నాము. ఏం తీసుకెళ్ళాలి? అప్పటికి కొద్ది రోజుల ముందే మా మామగారి ఫ్రెండ్స్ వచ్చి, నేను చేసిన టమాటా పప్పు, టమాటా చారు, టమాటా పచ్చడి, వాళ్ళ కంట పడకుండా ఏమండి చేసిన టమాటా ఆమ్లెట్ తిని, హైదరాబాద్ లో మా మామగారి దగ్గర మీ కోడలు వంట బ్రహ్మాండం గా చేసింది అని మెచ్చుకున్నారట! కాబట్టి ఏదైనా చేసి తీసుకెళ్ళాలని నిర్ణయించుకున్నాము. ఆయననే డిసైడ్ చేయమని అడిగాను కదా. ఇక నేను వూరుకొవచ్చుగా! అబ్బే అంత మంచి బుద్ధి ఏది? రెండుమూడు సార్లు అర్ద కిలో గాజర్లు హల్వా చేసిన ధైర్యం, అనుభవంతో "ఏమండీ గాజర్ హల్వా చేయనా?" అని అడిగా. ఆ హల్వా ఆయనకూ నచ్చటము వలన సరే అనేసారు.

"ఎంత ఒక కిలో చేయనా?"

"కిలో ఏం సరిపోతుంది?"

"పోనీ రెండు కిలోలు?"

"కాదులే మూడు కిలోలు చేయి. మనింట్లో అందరికీ స్వీట్ ఇష్టము కదా." అన్నారు.

సరే కిర్కీ మార్కెట్ కి గాజర్ తెద్దామని వెళ్ళాము. గాజర్ ఫ్రెష్ గా వుండటముతో తెగ నచ్చేసి నాలుగు కిలోలు తీసుకున్నారు. సాయంకాలం పాలవాడికి ఎనిమిది లీటర్ల పాలు కావాలని చెప్పాను. ఏమండి ఇరుగయ్యనీ, పొరుగయ్యనీ అడిగి, బ్లాక్ లో కొంత వైట్ లో కొంత కొని ఎనిమిది కిలోలల పంచదార తెచ్చారు. సామాన్లన్నీ వచ్చేసాయి. రాత్రి మూడు గంట వరకు గాజర్

తురిమినా వుత్సాహంగానే వున్నాను. మొదటిసారికదా ఇంత పెద్ద ప్రయోగం చేయడం. ఉండదేంటి మరి. పొద్దున పాలవాడు వచ్చేలోపల జీడి పప్పు వేయించి వుంచుదామని తీసాను. మళ్లీ దానిదో కథ. పదిరూపాయలకే కిలో అని ఇంటిముందుకు ఓ అమ్మాయి తెస్తే అందరమూ ఎగబడి కొనేసాము. ఆ తరువాత ఎవరికో అనుమానం వచ్చి కిలో జీడిపప్పు తూకం వేయిస్తే పూర్తిగా అర్ధ కిలో కూడా లేదు. ఇంకో కిలో కిస్మిస్స్ లు ఓ రెండు కిలోల నెయ్యిలో వేయించి, ఓ వంద గ్రాములు ఇలాచీలు పొడి చేసేసరికి పాలవాడు రానే వచ్చాడు. పక్క ఫ్లాట్ లోనే ఉన్న, మిసెస్ బల్బీర్ దగ్గరికి వెళ్ళి పెద్ద గిన్నె కావాలని అడిగాను, మరి ఆమె దగ్గరే కదా పెద్ద పెద్ద గిన్నెలున్నాయి. ఏం చేస్తావంటే గాజర్ హల్వా అన్నాను. ఎన్ని కిలోలు అంటూ చిన్న గిన్నె చూపిస్తే ఇది సరిపోదు నాలుగు కిలోలు అని గొప్పగా చెప్పాను. పెద్ద గిన్నె తీసి ఇస్తూ, "ఇత్నా కర్ సక్తీ క్యా?" అనగానే నాకు ఎంత కోపం వచ్చిందో! ఇంత చేస్తున్నానని కుళ్ళుకుంటోంది. అందుకే మనం వంట చేసేటప్పుడు ఎవ్వరినీ రానీయద్దు అనేవారు అత్తయ్య గారు అనుకొని జవాబివ్వకుండా గిన్నె తీసుకొని వచ్చేసాను. కిరోసిన్ స్టవ్ వెలిగించా. మరి అప్పుడు మాకు గాస్ కొరత, పంచాదర కొరత కదా! అందుకే చాలా పొదుపుగా వాడే వాళ్ళము, గిన్నెలో నాలుగు కిలోల గాజర్ తురుము, నాలుగు  కిలోల పంచదార, ఎనిమిది కిలోల పాలు కలిపి పెట్టేసి, బట్టలు సర్దుకోవటము మొదలు పెట్టాను. మరి సాయంకాలము నాలుగింటికే ట్రైన్. అప్పటికి పన్నెండైంది . భోజనాలయ్యాయి, బాగ్ సద్దుళ్ళు కూడా అయ్యాయి. టైం అయిపోతోంది. కాని హల్వానే కొంచం కూడా చిక్కబడలేదు. అలాగే ఉంది. అలిగిన పెళ్లాంలా! ఏంచేయాలి? ఎవరికిద్దామన్నా అందరూ సెలవల్లో వెళ్ళిపోతున్నారు. ఇంతలో ఆపత్ భాంధవి మిసెస్. బల్బీర్ వచ్చి అయ్యిందా అని అడిగింది. ఏడుపు మొహం వేసుకొని చూపించాను. ఏం మాట్లాడకుండా వెళ్ళిపోయింది. ఈ మాత్రం దానికి అడగటమెందుకో? అని గొణుక్కుంటూ ఉండగా, ఇంకో రెండు గిన్నెలు తెచ్చి మొత్తం కలిపి, మూడు గిన్నెలలోకి సర్ది, గాస్ స్టవ్వుల మీదికి కూడా ఎక్కించి నువ్వు ఒకటి కలుపు నేను రెండు కలుపుతాను అని చక చకా కలపటము మొదలు పెట్టింది. హమ్మయ్య ఎలా అయితేనేం సరిగ్గా ట్రైన్ టైమ్ కి పూర్తి చేసి, ఆవిడ దగ్గరే వున్న ఓ పెద్ద కాన్లో సర్ది ఇచ్చింది. ఏమో అనుకున్నాను కానీ, పాపం ఆ గిన్నెలు కూడా ఆవిడే తోమేసుకుంది. అంత వేడి వేడి హల్వా ఎలా తీసుకెళ్ళామని మటుకు అడగొద్దు. కాన్ వేడివేడి గా చురకలేస్తూంటే కూలీ మమ్మలినెంత తిట్టాడో చెప్పలేనుగా! ఇక  రుచి అంటారా నాలుగు కిలోల గాజర్, నాలుగు  కిలోల పంచదార, ఎనిమిది లీటర్ల పాలూ, రెండు కిలోల నెయ్యీ, కిలో అనుకున్న అర్ధ కిలో జీడిపప్పూ, కిలో కిస్మిస్, 25 గ్రాములకు తగ్గని ఇలాచీ పొడీ తో ఆరుగంటలు వుడికిన హల్వా బాగుండక ఏమౌతుంది !

(సాహితి - 17, 2009)

❖❖❖❖❖




❖❖❖❖❖

# సంగీత నాదామృతం ___ కృతి

డా. పద్మ మల్లెల, సిడ్నీ

ముందుగా ఈ సంచికలో మన వాహిని పత్రిక సంచాలకురాలు శ్రీమతి విజయ గొల్లపూడి వారి కుటుంబ సభ్యులకు వారి తల్లిగారైన శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. మనం గత సంచికలో సంగీత రచనలలో కీర్తన అనే రచన గురించి తెలుసుకున్నాంకదా! దానికి అనుక్రమణగా ఇప్పుడు కృతి అనే సంగీత రచన గురించి తెలుసుకుందాం. కృతి అంటే కృతము అనేసంస్కృతపదం నుండి వచ్చిందని చెప్పొచ్చు. కృతము అంటే మనం చేసే ఒక పనిని సూచిస్తుంది. కనుక ఒక వాగ్గేయకారుడు ఒక రచనను చేసే పనిని సూచిస్తూ కృతి అనే పదం సంగీతం లో ఆవిర్భవించింది అని చెప్పవచ్చు. స్థూలంగా 'యత్కృతం తత్ కృతి' అంటే ఏదయితే చేయబడిందో అది కృతి అని పేర్కొనబడింది. ఒకరకంగా కవిత్వం లోఎలాఅయితే ఒక కావ్యాన్ని ఆకవియొక్కకృతి అని పేర్కొంటారోఅలాగే చక్కని సంగీత, సాహిత్య మరియు భావపరిపుష్టి కలిగిన ఒక్కచక్కని సంగీత రచననే కృతి అని పేర్కొంటారు. ఇంతకుముందు పేర్కొన్న గీతం, వర్ణం లాంటి సంగీత రచనలలోఅన్నిసంగీత లక్షణాలను వ్యక్తీకరించటానికి కొన్ని పరిమితులుంటాయి. కానీ ఒక కృతిలో ఒక వాగ్గేయకారుడికి తమ తమ సంగీత, సాహిత్యమరియు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుంది.

ఇక కృతి లో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే విభాగాలు ఉంటాయి. అయితే కీర్తనలో కూడా ఇవే భాగాలున్నప్పటికీ కృతిలో ఎక్కువ సంగతులు ఉంటాయి. కృతులలో సంగతి అనే అంశాన్ని ప్రవేశ పెట్టింది త్యాగరాజస్వామి అని చెప్పుకోవచ్చు. సంగతి అంటే ఒకే సాహిత్య అంశానికి ఆ రాగం లోని అతి సులభమైన సంచారంనుంచి క్లిష్టతరమైన సంచారాల వరకూ రక్తితో రంజకత్వం ఇనుమడించేలా ప్రస్తారించటం అన్నమాట. ఈ సంగీతరచన గురించి గతసంచికలోనే కొంత వివరించటం జరిగింది కనుక ఇప్పుడు ఈ కృతి లేక కీర్తన అనే రచనలలోని అలంకారిక విభాగాల గురించిన వివరాలను తెలుసుకుందాం. అవి ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

1) ముక్తాయి స్వరం లేక చిట్టస్వరం
2) స్వరసాహిత్యం
3) సమిష్టి చరణం
4) మధ్యమకాల సాహిత్యం మొదలయినవి. కనుక ఇప్పుడు వీటిగురించి వివరంగా తెలుసుకుందాం.

చిట్టస్వరం:

అంటే కీర్తన/ కృతి పాడి లేక వాయించేటప్పుడు సాధారణంగా అను పల్లవి మరియు చరణం తరువాత ఆ సంగీత రచన యొక్కరంజకత్వాన్ని ఇనుమడింప చేయటానిక లేక శ్రోతలకు ఉత్సాహాన్నిఇనుమడింప చేయటానిక 2 లేక 4 ఆవర్తనాలతోకూడిన స్వర ప్రస్తరాన్ని కలిగి ఉంటాయి.ఈ విభాగాన్ని చిట్టస్వరంఅని చెప్పుకోవచ్చు. త్రిమూర్తుల కృతులలో ఎక్కువగా శ్యామశాస్త్రులవారికృతులలో ఎక్కువగా కనపడతాయి.నిజానికి ఈ విభాగం post trinity వాగ్గేయ కారుల రచనలలో ఎక్కువ కనబడుతాయి. ఉదాహరణకి మన అందరికీ చిరపరిచితమయిన మైసూర్ వాసుదేవాచార్యులవారి ఖమాస్ రాగంలోని బ్రోచేవారెవరురా అనే కీర్తనలోని 'సా సనినిదదప మపాదమా' పట్టం సుబ్రహ్మణ్య అయ్యర్ వారి కదనకుతూహల రాగంలోని రఘువంశ సుధాంబుది చంద్ర లోని 'సారిమగారిస రీమమదా'. అనే స్వరాలు.

అయితే ఈ రఘువంశ కృతిలోని చిట్టస్వరం పట్ణం వారు కాకుండా వారి సమకాలీకులు తిరువయ్యారు సుబ్రహ్మణ్య అయ్యారు గారు రచించారు. అయితే తరువాతి కాలంలో చాలా అన్నమాచార్యకృతులకు చిట్టస్వరాలు సమకూర్చడం జరిగింది.

స్వరసాహిత్యం:

కృతి లేక కీర్తనలలో ఉండే ఆలంకారిక అంగాలలో తరువాతది స్వరసాహిత్యం అంటే ఒక కృతి ప్రదర్శించేటప్పుడు అనుపల్లవి తరువాత ఒక స్వర సముదాయాన్ని ప్రదర్శించి చరణం తరువాత ఆ స్వరానికి సాహిత్యాన్ని ప్రదర్శించటం స్వరసాహిత్యంగా చెప్పబడుతుంది. ఇవి ముఖ్యంగా సంగీత త్రిమూర్తులలో శ్యామశాస్త్రుల వారి రచనలలో బాగా కనపడతాయి. ఉదాహరణకి ఆనందభైరవి కృతి మరివేరేగతి ఎవ్వరమ్మా అనే కృతి లో అనుపల్లవి తరువాత 'పా దపమగ పమగరి' అని స్వరం ప్రదర్శించి చరణం తరువాత 'పాదయుగము మదిలొ దలచి'అనే స్వర సాహిత్యాన్నిప్రదర్శించటం జరుగుతుంది. ఈ రకమైన స్వరసాహిత్య రచనలు ఆధునిక వాగ్గేయకారులలో మైసూర్ వాసుదేవాచార్యుల వారు చాలా రచించారు. ఇంకా ఈ రకమైన ప్రక్రియ స్వరజతులలో కూడా కనబడుతుంది. ఉదాహరణకి మన అందరికీ చిరపరిచితమైన రచనలు రారవేణు గోపబాలా, సాంబశివాయనవే వంటివి స్వర సాహిత్యాలుగానే పాడబడుతాయి.

సమిష్టి చరణం:

ఈ సమిష్టిచరణం అనే ఆలంకారిక అంగం ముఖ్యంగా ముత్తుస్వామి దీక్షితుల వారి రచనలలో కనపడుతుంది. ఆధునిక వాగ్గేయకారులలో డా.మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారి రచనలలోకూడా ఈ సమిష్టి చరణం అనే అంగాన్నిగమనించవచ్చు.ఉదాహరణకి మనకందరికీ చిరపరిచితమైన నాట రాగంలోని దీక్షితు వారి కీర్తన మహాగణపతిం మనసా స్మరామి అనే రచనలో మహాకావ్యనాటకాదిప్రియం అనే భాగం ఈ సమిష్టి చరణమే. కనుక ఈ సమిష్టి చరణం అంటే ఏమిటంటే కృతి లేక కీర్తన లోని అనుపల్లవి మరియు చరణం విడి విడిగా కాక కలిపేసి ఒక సమిష్టి అంగంగా ఉంటాయి. ఇక చరణానికి సంబంధించిన విభాగం మధ్యమ కాలంలో సాగుతుంది.

ఇంకా ఈ అంగాలలో మిగతావాటి గురించి వచ్చే సంచికలో తెలుసుకుందాం

ఇక ఇప్పుడు కీర్తనల పరంపర లో వసంత నవరాత్రుల దరిమిలా పంతువరాళి రాగం లోని త్యాగరాజ కీర్తన వాడారా దైవము మనసా గురించి తెలుసుకుందాం. ముందుగా కీర్తన సాహిత్యం:

పల్లవి:

వాడేరా దైవము మనసా

అనుపల్లవి:

ఆడిన మాటలు తప్పడనుచును ఆ చంద్రార్కముగ కీర్తి కలిగిన ॥వాడేరా॥

చరణం:

దండి రక్కసుల మదమణచను ఆ ఖండలాది సురకోటులను భూ

మండల సుజనుల పాలింపను కోదండపాణి రూపములతో వెలసిన॥వాడేరా॥

చరణం:

దారి తెలియలేని అజ్ఞానులక భవ నీరసించ దాటి మోక్షమందుటకు

నీరజారిధరుడుపదేశించే తారకనామముతోనువెలసిన ॥ వాడేరా॥

చరణం:

ధాతృవినుతుడైన త్యాగరాజుని చేతిపూజలంది బాగుగ ప్ర

ద్యోత నాన్వయమున జనించి సీతాపతియని పేరు కలిగిన ॥వాడేరా॥

ఈ కీర్తనలో అయ్యవారు ఈ జగత్తుకంతా దైవము రామచంద్రుడే అని తీర్మానంగా చెప్పారు.
చరణాలలో ఎందు ఆయసేమ దేవుడనచ్చన రాక్షస సంహారముగావించి సురలు భూసురులు
మరియూ విశ్వరక్షణ కై కోదండపాణి అంటే రాముడి రూపములతో వెలసిన వాడే తనకి దైవమని మనసుకు
ఉద్బోధ చేసుకుంటున్నారు. రెండవ చరణంలో ఈ సంసార సాగరాన్నిదాటి మోక్షసాధనకు నీరజారి ధీరుడు అంటే చంద్రశేఖరుడు అంటే శివుడు ఉపదేశించే తారకనానమయిన రామ నామము కలిగి వాడే తన మనసుకు దైవమని అంటూ 3 వ చరణం లోభూలోకంలో త్యాగరాజుచేత పూజలందుకుని సీతాపతి యని పేరుకలిగిన వాడేరా దైవము అని అతి చక్కని కీర్తనను అందరూ ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను.పాఠకులందరికీ ప్లవ నామ సంవత్సర మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలతో సెలవు తీసుకుంటున్నాను.
సంగీతజ్ఞులు శ్రీ కె.వి. నారాయణస్వామిగారి గళంలో క్రింద లింకు ద్వారా విని ఆనందించండి.
https://www.youtube.com/watch?v=S-FQ82Fhz-0

❖❖❖❖❖




❖❖❖❖❖

# శిధిల నగరం – 2

(నెవిల్ షూట్ నవల "Ruined city" కి అనువాదం)

అనువాద కర్త: జి.వి.సోమనాధ శాస్త్రి (సోమసుధ), హైద్రాబాద్

(మొదటి ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచమంతా ఆర్ధికసంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఎక్కడ చూసినా నిరుద్యోగం తాండవిస్తోంది. ఈ సంక్షోభ సమయంలో తన సాంసారిక జీవితాన్ని కూడా పక్కన పెట్టి, బాంకరైన వారన్ తన ఆర్ధికసంస్థ మనుగడపైనే దృష్టినంతా కేంద్రీకరించాడు. మోరీస్లే కార్పోరేషన్ తమ ఊరి అభివృద్ధి విషయంలో ఋణం కోసం వచ్చినప్పుడు, మునాయిదాలో చెల్లించే వడ్డీపై ప్రత్యేకమైన క్లాజు లేకుండా ఋణాన్ని మంజూరు చేసేది లేదని ఖచ్చితంగా చెప్పాడతను. తరువాత. . .)

వెనుదిరిగి ఒంటరిగా తన గదిలోకి వచ్చాడతను.

ప్రస్తుతం ఉన్న ఆర్ధికమాంద్య పరిస్థితుల్లో ముఖ్యమైన విషయమదే! కానీ ఈ మొత్తాన్ని స్థానిక సంస్థలపై వెచ్చించటం కన్నా ఖండాభివృద్ధికి వినియోగిస్తే మంచిదని అతని భావన.

అతని బల్ల పైన బజర్ చిన్నగా మోగింది. దాన్ని నొక్కగానే ఫోనులోంచి కార్యదర్శి మాటలు వినిపించాయి. "మిసెస్ వారన్ మీతో మాట్లాడతారట సర్! ఆమెకు మీరు సమావేశంలో ఉన్నారని చెప్పాను. ఆమెతో కలపమంటారా?"

"సరె!"

అతను పూర్తిగా అలసిపోయి ఉన్నాడు. తనకి ఫోను కాల్ వచ్చేలోగా బల్లపై వెండి బాక్స్ లో ఉన్న సిగరెట్టుని కాల్చటానికి తీసుకొన్నాడు. కానీ అది చేతిలోంచి జారి నేలపై పడింది. వంగొని తీసుకొనే ఓపిక కూడా లేక దాన్ని అలాగే వదిలేసి, బల్లపైనుంచి మరొక దాన్ని అందుకొన్నాడు. దాన్ని వెలిగించి కాలుస్తూ కుర్చీలో కూలబడ్డాడు. ఇంతలో టెలిఫోను మోగింది.

టెలిఫోనులో అతని భార్య గొంతు ధ్వనించింది. "ఓ హెన్రీ! మీరేనా? నేను ఫోను చేయగానే మీరు మాట్లాడితే బాగుండేది. అరగంట క్రితం ఫోను చేశాను."

"క్షమించు. అప్పుడు నేనొక సమావేశంలో ఉన్నాను. ఆ విషయం మిస్ స్టీఫెన్స్ చెప్పలేదా?" ఓపికగా బదులిచ్చాడతను.

"చెప్పి ఉండొచ్చు. కానీ మిస్ స్టీఫెన్స్ మాటలను అంతగా పట్టించుకోలేదు. హెన్రీ! ఇంతకాలం ఎక్కడ ఉన్నారు? ఎనిమిది రోజులుగా మిమ్మల్ని చూడలేదు."

ఒక్క క్షణం ఆలోచించాడతను. "అన్నాళ్ళయిందా? సరె! గత వారం నువ్వు స్కాట్లాండ్ వెళ్ళావు కదూ! సోమ, మంగళవారాల్లో రాత్రి నేను యింట్లోనే ఉన్నాను. తరువాత వ్యాపారంపై దేశాలు చూడ్డానికెళ్ళాను. ఈ రాత్రి భోజనానికొస్తాను."

"దేశాలెళ్ళారా? ప్రయాణం సరదాగా సాగిందా?"

"అంతేం లేదు. హెల్సింగ్ఫర్స్ వెళ్ళాల్సి వచ్చింది. అక్కడనుంచి బెర్లిన్. . "

"ఓ! హెల్సింగ్ఫర్స్? బాగా విసుగు పుట్టే ప్రాంతం. అక్కడ చెట్లు, నీరు, ఫిన్లాండ్ ప్రజలు ఎప్పుడూ నిస్తేజంగా ఉంటారు. సముద్రతీరంలో తిరగటమంటే నాకు చాలా సరదా! కానీ వాళ్ళు అక్కడేమీ లేదని నిరుత్సాహపరిచారు. సాయంత్రమంతా మేము జూదం ఆడాం.

వయొలెట్ నుంచి టామీ శాంసన్ పదిహేను పౌండ్లు గెలుచుకొన్నాడు. ఆమెకు చాలా కోపం వచ్చింది." ఆమెకు అవి సరదా కబుర్లే కావచ్చు, అలాంటి కబుర్లంటే అతనికి చిరాకు.

"రాత్రి భోజనానికి వస్తున్నాను. అప్పుడు నా ప్రయాణ వివరాలన్నీ చెబుతాను" చిరాకుని అణుచుకొంటూ చెప్పాడు.

"అలాగే! రాత్రికి ఒకరిద్దర్ని భోజనానికి పిలుస్తున్నాను. మా అందరికీ మీ ప్రయాణం గురించి చెబుదురు గానీ!"

అతని ముఖం పాలిపోయింది. "ఎవరొస్తున్నారు?"

"ఎవరూ లేరు. వయొలెట్, మేరీ, సర్ జాన్ మరియు లేడీ కొహెన్. ఇంకా పామెలా ఆల్నట్, జెర్రీ షా, లార్డ్ చెరిటాన్."

కోపంతో అతను ముఖాన్ని చిట్లించాడు. "చెరిటాన్ దేనికి? అతను నీకు తెలుసని నాకు తెలీదు."

"ఓ! పరాచికాలొద్దు. అతను చాలా సరదాగా ఉంటాడని వయొలెట్ చెప్పింది. అది కాకుండా సర్ జాన్ అతన్ని కలవాలనుకొంటున్నాడు."

వారన్ తాను బాగా అలసిపోవటం వలన క్లబ్బులోనే భోజనం చేసి, అక్కడే నిద్రపోతానని భార్యకు చెప్పాలనుకొన్నాడు. కానీ తన ఆలోచన మార్చుకోక తప్పలేదు.

"అలాగే! ఆరున్నరకల్లా యింటి దగ్గర ఉంటాను. మరొక మనిషి ఎవరు?"

"మరొక మనిషేమిటి?"

అతని ముఖం కోపంతో బిగుసుకొంది. "నువ్వు నాకు నలుగురు ఆడవాళ్ళు, ముగ్గురు మగవాళ్ళ పేర్లే చెప్పావు. కొంచెం ఎబ్బెట్టుగా లేదు?"

"ఎందుకు? లార్డ్ చెరిటన్, సర్ జాన్, ప్రిన్స్ ఆలీ, జెర్రీషా! సరిపోయిందిగా!"

"ప్రిన్స్ ఆలీ సయ్యద్ వస్తున్నాడా?"

"అవును డియర్! నేను రమ్మన్నాను."

అతని ముఖం ఎర్రబడింది. "సరె! ఆరున్నరకల్లా యింటి దగ్గర ఉంటాను."
ఫోను పెట్టేసి ఆంతరంగిక కార్యదర్శి మిస్టర్ థామస్ మోర్గాన్ బటన్ ని నొక్కాడు. "మిస్టర్ మోర్గాన్! హైన్రాత్ ని కలవటానికి వెడుతున్నాను. ఈ రోజు మరి రాను" అతనికి చెప్పాడు.

ఒంట్లో నిస్సత్తువగా ఉన్నా, థ్రాంగ్ మోర్టాన్ వీధిలోనున్న హైన్రాత్ కార్యాలయానికి ఓపిగ్గా కాలినడకన వెడుతున్నాడతను. స్టాక్ ఎక్ఛేంజ్ కార్యాలయం మెట్ల మీద యిద్దరు యువకులు నాణాలు పైకెగరేసి ఆడుకొంటున్నారు. వారు జనాల మధ్య నుంచి నడిచి వెడుతున్న హెన్రీని చూసి ఆగారు.

"ఎవరతను?" ఒకడు అడిగాడు.

"వారన్ సన్స్ అండ్ మోర్టిమర్ అని నగరంలోనే మంచి పేరున్న బాంకింగ్ సంస్థ. ప్రస్తుతం ఆ సంస్థ వ్యాపారాన్ని చూసుకొంటున్న హెన్రీ వారన్ అతనే! నీకతను తెలీదా?"

రెండవ వ్యక్తి తెలీదన్నట్లు తలూపాడు. "నత్తగుల్లను మింగిన వాడిలా ఆ వాలకమేంటి?" వ్యాఖ్యానించాడతను.

"నీ భార్య నల్లోడితో పోతుంటే నీ వాలకం అలాగే ఉంటుంది" అంటూ నవ్వాడతను.

ఆ రాత్రి భోజనాల సమయమంతా వారన్ కు నిస్సత్తువగానే గడిచింది. ఆడవారంతా ఆ గదిని విడిచిపెట్టారు. వారన్ చేతిలో కొద్దిగా బ్రాందీతో కూర్చున్న చోటి నుంచి లేచాడు.

చెరిటాన్ వద్దకు సర్ జాన్ కోహెన్ వచ్చి పరిశ్రమల గురించి మాట్లాడుతున్నాడు. "మంచి అవకాశాలు యిప్పుడిప్పుడే వస్తున్నాయి. . . . ప్రతి రంగంలోను, ప్రతిరోజు.. ." చెప్పాడతను.

"ఆసక్తికరంగా ఉంది. కొనుగోళ్ళకి యిది మంచి సమయమంటారు" చెరిటాన్ అన్నాడు.

"ఖచ్చితంగా చెప్పగలను. కాకపోతే కొంచెం విచక్షణ కూడా అవసరం."

వారన్ తన చేతిలోని గ్లాసును జాగ్రత్తగా బల్లపై ఉంచాడు. "మీరు చెప్పేది నిజమే కావచ్చు. కానీ కొనుగోళ్ళ విషయంలో దేవదూతకి, సన్యాసినికి మధ్య దృష్టిలో ఉన్న విచక్షణను చూపాల్సిన అవసరం ఉందంటాను."

"దానితో నేనేకీభవించను" కొహెన్ అన్నాడు. "బంగారాన్నే చూడండి."

"ప్రస్తుతం బంగారం వైపు చూడటం మంచిది కాదు" వారన్ అన్నాడు. "ఆరు నెలల క్రితం నేనేం చూడాలనుకున్నానో కాదు. . . ప్రస్తుతం ఏం చూడాలో చెప్పండి."

కొహెన్ ముఖంలో రంగులు మారాయి. ఆలోచిస్తున్న వారన్ కి విషయం అర్ధమైంది. అతని చేతిలో బులంగో మైన్స్ ఉన్నాయి. వాటిని చెరిటాన్ కి అంటగట్టాలని కొహెన్ ఎత్తుగడ కాదు గదా? అంటగట్టగలడు కూడా! కుర్రాడు తేలికగా మోసపోయేంత తెలివితక్కువవాడు.

ప్రిన్స్ ఆలీ సయ్యద్ చిన్నగా దగ్గాడు. "నా వరకు ఈ స్టాక్ ఎక్చేంజ్ వ్యవహారాలు నా కర్థం కావు. నేను గుర్రప్పందాలను యిష్టపడతాను. ఆ రకంగా సొమ్ము చేసుకోవటం ఎక్కువ అనుకూలమైన మార్గమని నేను నమ్ముతాను."

వారన్ అవునన్నట్లు తలూపాడు. అతను అన్ని రంగాల్లో పోటీతత్వాన్ని గౌరవిస్తాడు. "ఎందుకంటే అది మీ స్వంత తెలివితేటల ప్రకారం ఆడుతారు గనుక. కానీ ఏ ఆటలోనైనా ఇతరుల సలహా తీసుకోవటం మొదలెట్టినప్పుడే అసలు కష్టాలు మొదలవుతాయి."

"గుర్రాల మీదైనా. . . స్టాక్ ఎక్చేంజ్ లోనైనా" చెరిటాన్ నవ్వుతూ అన్నాడు.

వారన్ అవునన్నట్లు తలూపాడు. "నేను బాంకర్నే కావచ్చు. కానీ నేను సలహాలు తీసుకోను, పెద్దగా ఆర్థిక విజయాలను ఆశించను. నా పద్ధతిలో ప్రశాంతంగా, ఈ క్లిష్టపరిస్థితుల్లో కూడా, నెట్టుకొనిపోవాలని చూస్తాను. కానీ కొనుగోళ్ళకి యిది మంచి సమయమని చెప్పలేను."

"మీరైతే ఏం చేస్తారు?" కొహెన్ నిర్లక్ష్యంగా అడిగాడు.

"నా సొమ్మంతా బంగారంగా మార్చి, ఒక పెద్ద యినప్పెట్టెలో దాచి దానిపై కూర్చుంటాను" వారన్ నవ్వుతూ అన్నాడు. "అచ్చమైన బంగారం. . .ఈ కాగితం సొమ్ములు కాదు."

వీరు మాట్లాడుకొనే గది వెనుకభాగంలో మసక వెలుతురులో కొవ్వొత్తుల నీడ కమ్ముకొన్న గదిలోకి బట్లర్ ఇవాన్స్ వచ్చాడు. వీరంతా భోజనాలు చేసిన వెండిపళ్ళాలను ఒక ట్రేలో ఉంచి, వాటిపై ఆకుపచ్చ ముతక గుడ్డను కప్పి, వీళ్ళెవరూ గమనించకుండా నిశ్శబ్దంగా ఆ గదిలోంచి తప్పుకొన్నాడు. ఆ ట్రేతో అతను వంటగదిలోకి వెళ్ళి దానిని వెండి అలమరాలో ఉంచి దానికి తాళం పెట్టాడు. ఆ తాళం జేబులో పెట్టుకొని, అతను హౌసుకీపరు గదిలోకి వెళ్ళాడు. అక్కడ పనిపిల్ల ఎల్సీ నిప్పు గూటి పక్కన కూర్చుని ఏదో అల్లుతోంది.

"మిసెస్ హిగ్గిన్స్ ఎక్కడ?" బట్లర్ అడిగాడు.

"సినిమాకెళ్ళింది. ఆమెతో పనుందా?"

అతను నిప్పుగూటిపైన గూటిలో ఉన్న గొట్టాన్ని తీసుకొన్నాడు. దానిలో పొగాకు నింపి, "అగ్గిపెట్టె కావాలి" అన్నాడు.

"నా దగ్గర కొన్ని అగ్గిపుల్లలున్నాయి" అంటూ యిచ్చిందామె. అతను గొట్టంలో పొగాకును అంటిస్తూంటే చూసిందామె. "కబుర్లేమన్నా ఉన్నాయా?"

"కుర్రతను లేడూ? చెరిటాన్. అతన్ని మోసం చేయాలని చూస్తున్నారు."

"వారన్ అయ్యగారు కాదుగా?"

"కాదు. కొహెన్."

ఆమె తను అల్లుతున్న దాన్ని ఒళ్ళోకి జారవిడిచింది. "వాళ్ళు అతన్ని ఏమి చేయాలనుకొంటున్నారు?" ఆసక్తిగా అడిగింది.

"ఆయన పనికిరాని మైనింగ్ వాటాలేవో కొన్నట్లున్నాడు. దాన్ని యితనికి అంటగట్టాలని చూస్తున్నాడు. అయ్యగారు అతని ప్రయత్నాన్ని అడ్డుకొంటున్నారు."

"కొహెన్ విషయంలో నువ్వేం చెప్పినా నేను నమ్ముతాను" చెప్పిందామె. "అతను చెడ్డవాడు. ఆ నల్లమనిషి . . .సయ్యద్ గాడు. . . మధ్యాహ్నమే వచ్చి కూర్చున్నాడు. అమ్మగారితో . . . .తలుపులు తీసుకొని మరీను. . . చూడ్డానికి అసహ్యం అనిపించింది."

"అది ఎక్కువకాలం నడవదు. నా అభిప్రాయంలో ఎప్పుడో ముక్కలయ్యే పరిస్థితి వస్తుంది" బట్లర్ అన్నాడు.

అతడు పొగ పీల్చటం ముగించి తన చేతి గడియారాన్ని చూసుకొన్నాడు. తరువాత ఒక ట్రేలో వైన్ సీసాలు, గ్లాసులు, స్ట్రాప్ లను సర్దుకొని మేడ మెట్లెక్కి డ్రాయింగ్ హాల్లోకి వెళ్ళాడు. అక్కడ రెండు బల్లల దగ్గర బ్రిడ్జ్ ఆట కొనసాగుతోంది. కానీ కొహెన్, చెరిటాన్ యిద్దరూ దూరంగా నిప్పుగూటి పక్కన కూర్చుని గంభీరంగా మాట్లాడుకొంటున్నారు.

ఆ సాయంత్రం అలసట వల్ల వారన్ చాలా అస్థిమితంగా ఉన్నాడు. అతను బ్రిడ్జ్ ఆటను నైపుణ్యంతో ఆడినా, మర్యాద కొరకు తన అతిధులకు కొంత సొమ్ము ఓడిపోయాడు. గెలుచుకొన్న వారిలో పామెలా ఆల్నట్ కూడా ఉంది. చివరగా వైన్ త్రాగాక, అతిధులంతా బయల్దేరే సన్నాహాల్లో పడ్డారు.

కోటు తొడుక్కోవటంలో చెరిటాన్ కి వారన్ సాయపడ్డాడు. "మిమ్మల్ని కలవటం చాలా ఆహ్లాదంగా ఉంది" అన్నాడతను.

"చాలా రమ్యమైన సాయంత్రం" యువకుడు మర్యాదపూర్వకంగా బదులిచ్చాడు.

వారన్ పెదాలపై చిరు మందహాసం తొణికిసలాడింది. "బాగా ఆనందించి ఉంటారు."

"దేనికి? నిజంగానే ఆనందించా!"

"ఆ మాట వినటానికి విచారిస్తున్నా!"

ఇద్దరిమధ్య ఒక్క క్షణం విరామం. "మీరన్నదానికి నా దగ్గర సమాధానం లేదు" చెరిటాన్ అన్నాడు.

" ఈ రాత్రి మీరిక్కడికి వచ్చినందుకు విచారిస్తున్నా!" వారన్ చెప్పాడు. "మీరు రావటం నాకు ఆనందమే! కానీ అది మీకు నష్టం కలిగించలేదని భావిస్తున్నా!"

ఆ మాటలకు యువకుడు తెల్లబోయి చూశాడు. "కొహెన్ గురించేనా మీరనేది? మీ సలహాకు ధన్యవాదాలు."

"నా అతిధులందరూ మీ తరహాలో ఉన్నవాళ్ళు కాదు" వారన్ ఉల్లాసంగా అన్నాడు. "నేనే మీ స్థానంలో ఉంటే యిలాంటి చోటికి వచ్చేవాణ్ణి కాదు."

అతను యువకుణ్ణి గుమ్మం దగ్గర దిగవిడిచి యింట్లోకి వచ్చాడు.

(సశేషం)

❖❖❖❖❖



# తెలుగువాణి

## *Radio 2TripleO FM 98.5MHz*

*8 -10AM on Saturday – Sydney Time*
*2.30 -4.30 AM on Saturday - India Time*
*(Please check for equivalent Local time@ your place)*

*Listen to Teluguvani on Radio 2Triple O FM 98.5MHz or DAB 985 or Listen audio by dialing: +61 2 8080 5650 Or Tunein App on Android / iPhone*

*Follow the links below :*

*https://Radio2tripleo.com.au*
*http://s7.viastreaming.net/8500/m*
*https://www.facebook.com/telugu.vani.52*

ఈవారం ప్రశ్న సమాధానం: *Please click the link below:*
*https://www.sydneytelugu.org/resources/evaram-prasna*

*Mrs Raja Tallapragada – Convener*

*Mr Chandrasekhar Raghavaraju -Coordinator*

*Mr Sai Gollapudi - Coordinator*

*For sponsorship and other details contact :*
*Convener on 0422 953 668 or*

*Email: vani@sydneytelugu.org*

❖❖❖❖❖



## వాహిని పాఠకుల స్పందన

పెయ్యేటి శ్రీదేవిగారి ముఖచిత్రంతో వెలువడిన వాహినిని చూడగానే మనసు బాధతో నిండిపోయింది... ఈ మధ్యనే 'కథాకేళి' కార్యక్రమంలో వారితో మాట్లాడాను... ఇద్దరం ప్రక్క ప్రక్కనే కూర్చున్నాము... కొన్ని బంధాల విలువలు మాటలకందవు... విజయగారికి తీరని లోటు ఇది... ఆవిడ ఆవేదన కాలమే నెమ్మదిగా పరిష్కరిస్తుందని తలుస్తాను...

స్థూల దేహానికి జనన మరణాలు తప్పవు... భగవద్గీత సారాంశం ఇదే చెప్తుంది మనకు... పెయ్యేటి రంగారావుగారి వివరణ మనసుకు ధైర్యాన్ని అందిస్తున్నట్లుగా ఉంది... వారు స్థితప్రజ్ఞులు... శ్రీదేవిగారి మరణం వారికి తీరని లోటే అయినా, మనసును దిటవు పరుచుకోవాలని చెప్పే సాహసం చేస్తున్నాను...
లలిత రాంభట్లగారి శివరాత్రి వైశిష్ట్యం బాగుంది... మనం చేస్తున్న పూజల ఫలితం – వారి వివరణ బాగుంది... కమల పరచగారి 'శ్రీదేవిగారితో ముఖాముఖి' బాగుంది... కమల పరచగారి 'ప్రభాత కమలం బాగుంది...

శ్రీదేవిగారి 'బియ్యంలో రాళ్ళు' చాలా బాగుంటుంది... వారు ఆ పుస్తకాన్ని, వంశీగారి కార్యక్రమంలో, శ్రీమతి సుధగారి ద్వారా నాకు పంపించారు... సామాజిక స్పృహతో వుండే వారి రచనలు చాలా బాగుంటాయి... పెయ్యేటి శ్రీదేవిగారి 'సాహస వనిత' అద్యంతం నవ్వులు పండించింది...

జయలక్ష్మిగారి 'జీవనయానం' సరదగా ఉంది... డి కామేశ్వరిగారి 'మహిమ' ఉత్కంఠభరితంగా సాగుతోంది... ఆడది ఎప్పుడూ మోసపోతూనే వుంది... ఆమె చదువు, తెలివితేటలు కూడా ఆమెను రక్షించలేవని అనిపిస్తోంది...

పెయ్యేటి శ్రీదేవిగారి మరణం, విజయ గొల్లపూడి గారికి మరియు పెయ్యేటి రంగారావుగారికి తీరని దుఃఖాన్ని కలిగించిన మాట వాస్తవమే అయినా, భగవంతుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని, త్వరగా ఆ బాధనుంచి బయటకు రావాలని మరొకసారి కోరుకుంటూ...
శ్రీమతి పామీరు జానకీ దేవి, హైద్రాబాద్

❖❖❖❖❖

**తెలుగుదేలయన్న దేశంబు తెలుగేను,**

**తెలుగు వల్లభుండ తెలుగొకండ,**

**ఎల్లనృపులు గొలువ యెరుగవే బాసాడి,**

**దేశభాషలందు తెలుగు లెస్స!"**

**(అముక్తమాల్యద-శ్రీకృష్ణదేవరాయలు)**

❖❖❖❖❖

WESTMEAD
DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE



**Dr. Murali Thiruvengadam**
MBBS, FRACGP

Principal GP, Conjoint Lecturer
Western Sydney University

Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam

RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE

P: (02)88891383 | F: (02)86254326

# Bulk Billing

OPEN 7 DAYS

New Medical Centre at
## Quakers Hill

Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm

G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763

88891383
Fax: 86254326

www.railwayroadmedical.com.au

# శుభాకాంక్షలు సమకూరు సుఖములకు!

-శ్రీమతి విజయ చావలి, సిడ్నీ

నిశి నుండి దివము

శశి మరుగైతే రవి

తిమిరము తరువాత ప్రకాశము

కష్టము వెంట సుఖము

అజ్ఞానము వెంబడి జ్ఞానము

కారు చీకటి లాటి శార్వరి వత్సరము

కరోనా నిచ్చి  చేసింది మనుషుల దూరము

సాంకేతిక జ్ఞానం చూపింది మనసుల మమతలు

వెలికి వచ్చిన అజ్ఞాత కళలు

మకిలి తీయగ వెలుగు చూసేయి

వస్తోంది ప్లవ నామ నూత్నవత్సరము

ప్లవ మంటే తెప్ప

ఆటుపోట్లను రాటుదేలిన మనిషి

పయనం శార్వరి నుండి ప్లవ ముకు

తోటివానితో సామాజిక దూరముంటూనే

తోడు వచ్చిన జ్ఞానము వెంటన

సకల శుభము ల సందిట

ప్లవ నామ వత్సరమందు పయనం

సకల గ్రహ రాశుల సహజ గమనం

శుభము కలుగ చేయు

ఎండ వేళ సేద తీర్చు చెట్టు లాగ

కష్ట కడలి దాట తెప్ప లాగ

ప్లవ నామ వత్సరమొచ్చింది

ఫలితాలు చూపునంట

తలుపులు తెరుచు వెంట

సంబరాలు జరుగు నింట

అంబరము వరకు నంట

ప్లవ నామ వత్సర శుభా గమన వేళ

శుభాకాంక్షలు సమకూరు సుఖములకు!

❖❖❖❖❖

# కరోనా తో కనిపించని 2020 సంవత్సరం

-విజయ మాధవి గొల్లపూడి, సిడ్నీ

ఆరాధ్య వడివడిగా అడుగులు వేసుకుంటూ ఆఫీసునుండి బయటపడింది. వేడివేడి గాలులతో ఆమె ముఖం వడలిపోయింది. ఆకాశం ఎప్పటిలా లేదు.

"కాషాయంతో మేఘాలు సన్యాసం తీసుకున్నాయా? దానికి తోడు సూర్యభానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ భగభగ సెగలతో  వాతావరణాన్ని వాల్కనోవలయంగా మారుస్తున్నాడా ఏమిటి?"

అగ్నికి ఆజ్యం తోడైన రీతిలో ఇరవై కిలోమీటర్ల దూరంలో పొదలలో మంటలు రాజుకున్నాయంటూ వార్తలలో అలజడి.

"హే భగవాన్ ! ఏమిటి దారుణం! ప్రశాంతంగా సాగుతున్న జీవనంలో ఈ బుష్ ఫైర్స్ ఏమిటి? మంటల ఉధృతి ఆగదా?" ఇలా పరిపరివిధాల సాగుతున్న ఆలోచనల సాగరమధనం నుంచి ఒక్కసారిగా బయటపడి ఆరాధ్య కారు పార్కింగ్ కి చేరుకుంది. ఇంత వేడి గాడ్పుల మధ్య ఎలా ఇంతదూరం నడుచుకు వచ్చిందో తెలియకుండా ఉంది ఆమెకు. సౌకుమార్యమైన ఆమె ముఖం ఎర్రబారిపోయింది. బాగ్ లోంచి కారు తాళాలు బయటకు తీసింది. కారు పార్కింగ్ కి చేరుకోగానే మెదడుమొద్దుబారిపోయి కారు ఎక్కడ పార్క్ చేసిందో మరిచిపోయింది. సెల్లార్ టాప్ ఫ్లోర్ లో కారు కోసం వెతుక్కుంటూ ఒక్కో వరుసలో చూడసాగింది. ఇండియానుంచి తెచ్చుకున్న ఆరెంజ్ రంగు హనుమంతుడి బొమ్మ వ్రేలాడుతుంటే, అది ఖచ్చితంగా తన కారే అని గుర్తుపడుతుంది. ఎందుకంటే వర్క్ పూర్తి కాగానే ఈ రోజు నా బ్రెయిన్ పవర్ వాడనవసరం లేదు ఎక్కువగా అని ఆమె ఉద్దేశ్యం. కారు నంబర్ కూడా పెద్దగా గుర్తు పెట్టుకోదు.

"హమ్మయ్యా! జై హనుమాన్! జాగ్రత్తగా నన్ను ఇంటికి చేర్చు తండ్రీ!"అనుకుంటూ కారు సీటులో కూలబడింది. "ఏమిటిదీ నేను హాట్ ఓవెన్ లో ఉన్నానా?"

కారు లోపల భరింపరాని వేడి సెగలు. స్టీరింగ్ వీల్ పట్టుకోగానే మండుతున్న కడ్డీని పట్టుకున్నట్లుగా ఉంది. ఏ.సి ని హైలో పెట్టేసి కారు స్టార్ట్ చేసింది. అలవాటైన దారే కాబట్టి పది నిముషాలలో ఇంటికి చేరుకుంది. చుట్టూ వాతావరణం దట్టమైన పొగలు అలుముకున్నట్లుగా ఉంది. బర్నింగ్ స్మెల్ తో ఆమెకు విపరీతమైన తలనొప్పిగా ఉంది. దట్టమైన పొద మంటల వల్ల రోజూ వెళ్ళే ఈవినింగ్ వాక్ కు కూడా  మానుకుంది.

పిల్లలు, భర్త ఇంటికి చేరుకోవడానికి ఇంకా టైమ్ పడుతుంది. టి.వి లో వార్తలు పెట్టి  కిచెన్ లో స్నాక్స్ తయారు చేస్తూ, వంటపనిలో పడింది. ఏఏ ప్రదేశాలలో బుష్ ఫైర్స్ ఉన్నాయో వార్తలలో జాగ్రత్తగా వింటోంది. తను ఉన్న ప్రదేశానికి అంత ముప్పు లేదని అనుకుంది.

అక్కడక్కడ పొదలలో మంటల ప్రమాదం పొంచి ఉండటంతో ఆయా ప్రాంతాల వారిని ఇళ్ళు ఖాళీ చేయించి, సురక్షిత ప్రదేశాలకు ప్రభుత్వ రక్షణ యంత్రాంగం చేరుస్తున్నారు. ఈమంటలవల్ల వ్యాపారం బాగా దెబ్బతిన్న వ్యాపారస్థులకు ప్రభుత్వం తగినంత చేయూతనందిస్తూ రుణాలను చెల్లించడానికి గడువు పెంచింది. చుట్టూ ఎక్కడ ఏం జరుగుతుందో, ఆర్థిక స్థితి గతులు, ప్రభుత్వ  పనితీరు ఎప్పటికప్పుడు న్యూస్ అప్ డేట్ తెలుసుకుంటూ ఉండటం ఆమెకు అలవాటు.

ఇంతలో భర్త, పిల్లలు రావడంతో వారికి మంచినీళ్ళు , ప్లేట్లో పకోడీలు అందించింది. చిరు ఫలహారం తింటూ కుటుంబంలో నలుగురు ఆ రోజు జరిగిన విశేషాలు ముచ్చటించుకోసాగారు. ఇంటికి రాగానే అలా అందరూ కలిసి ఒక గంటసేపు ఫలహారంలో కబుర్లు నంజుకుతినటం వారి దినచర్యలో ఒక భాగం. ఏ సమస్య వచ్చినా పెద్ద, చిన్న, వాళ్ళ అభిప్రాయాలు వ్యక్తపరుచుకుంటూ స్నేహితుల లాగ మాట్లాడుకుంటారు.

ఆరాధ్య భర్త శశాంక్. బాధ్యతగా పిల్లల చదువు వ్యవహారాలు, భార్య కి కావలసినంత సపోర్ట్ అందిస్తూ, మరోప్రక్క హైద్రాబాద్

లో తన తల్లిదండ్రుల ఆరోగ్యం, ప్రాపర్టీ అఫైర్స్, బాగోగులు ఎప్పటికప్పుడు చూసుకుంటూ జీవితాన్ని సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్న ఉత్తమపురుషుడు. వారి సంతానం పల్లవి, పవన్ హైస్కూల్ లో చదువుతున్నారు. ఆస్ట్రేలియా లో కష్టం, సుఖం పంచుకోవటానికి వారికి ఇక వేరే ఇతర కుటుంబ సభ్యులు లేరు. కాకపోతే అడపా దడపా స్నేహితులు ఆహ్వానిస్తే వీకెండ్ పార్టీలకి హాజర్ కావడం, లేదా తెలుగు కమ్యూనిటీ ఫంక్షన్స్ లలో పాల్గొనడం అలా అలా వారి జీవితాలు సజావుగా సాగుతున్నాయి.

శశాంక్ మెల్లిగా అన్నాడు, "ఆరాధ్య నేను మార్చి మొదటివారంలో ఇండియా వెడదామనుకుంటున్నాను. ఈరోజే హ్యాపీ ట్రావెల్ కి ఫోన్ చేసి టికెట్ అవైలబిలిటీ గురించి కనుక్కున్నాను. సరే ముందు నీకు, పిల్లలకి చెప్పి రేపు కన్ఫర్మ్ చేద్దామనుకుంటున్నాను. మళ్ళీ రిటర్న్ మార్చి 23 కి వచ్చేస్తాను. పిల్లలకు ఎలాగు రెండు వారాలు శెలవులు. ఒకవారం మీరు కాస్త కష్టపడాలి. ఇపుడు ఒకసారి వెళ్ళి అమ్మ, నాన్నలను చూసుకుని, అన్నయ్య కొడుకు పెళ్ళికి హాజరై, నేను అమ్మాలనుకున్న అపార్ట్ మెంట్ కూడా మేటర్ ఫైనలైజ్ చేయాలి. అప్పటికి ఈ ఏడాది నేను అనుకున్న పన్లు కొన్ని పూర్తి అవుతాయి" అని వివరంగా చెప్పేసరికి అలాగే అని అందరూ శశాంక్ కి ఓకె చెప్పారు.

శశాంక్ వ్యక్తిత్వంతో ఆకట్టుకునే నైజం, అందర్నీ ఎంతో జాగ్రత్తగా చూసుకునే గుణంతో ఎవరు అతని మాటకు నో అని చెప్పరు.అతను ఏ మాట చెప్పినా అమోదయోగ్యంగా ఉంటుంది. ఆచితూచి ప్రతి మాట, ప్రతి అడుగు వేస్తూ ఉండటం అతడికి జీవితంలో అబ్బిన అపురూపమైన సద్గుణం. అటువంటివారికే స్థితప్రజ్ఞత అంటుకుని ఉంటుందేమో! వారికి కష్టాలు రావా, వచ్చినా వాటిని ఎదుర్కొనే ధైర్యం, సత్తా నరనరం లో నిండి ఉంటుంది. అదే గుణం తన కుటుంబంలో పిల్లలకు అవకాశం వచ్చినపుడు మెదడులోకి చొచ్చుకుపోయేలా తెలియచెపుతాడు.

"మనం ఈ బుష్ ఫైర్ కి పెద్దగా కలతపడక్కరలేదు. బయటకు వెళ్ళినపుడు కాస్త జాగ్రత్తలు ఏంటంటే సన్ స్క్రీన్ లోషన్, వాటర్ స్ప్రే ఫేన్ దగ్గర పెట్టుకోండి. డీహైడ్రేట్ కాకుండా వాటర్ ఇంకా బటర్ మిల్క్ తాగుతూ ఉండండి" అని తగు జాగ్రత్తలు చెప్పాడు శశాంక్. రెగ్యులర్ అప్ డేట్స్, అలర్ట్ మెసేజెస్ చూస్తూ ఉండాలి. కారులో నేను ఫస్ట్ ఎయిడ్ కిట్, ఎమర్జన్సీ సర్వైవల్ కిట్ కూడా ఉంచాను. ఎప్పుడు ఏ పరిస్థితి వచ్చినా అధైర్య పడకుండా వెంటనే తక్షణ చర్య ఏం తీసుకోవాలో అనేది చాలా ముఖ్యం. మన బ్రెయిన్ ను ఎప్పటికప్పుడు అనివార్య పరిస్థితి ఏది ఎదురైనా దానిని ఎదుర్కొనేటట్లుగా ట్యూన్ చేయటం చాలా అవసరం." శశాంక్ చెప్పిన విషయాలన్నిటినీ పిల్లలిద్దరూ, ఆరాధ్య శ్రద్ధగా విన్నారు.

ఆస్ట్రేలియా ఖండంలో సమ్మర్ పీరియడ్ నవంబర్- ఫిబ్రవరి నెలలలో బుష్ ఫైర్స్ సంభవించడం సర్వ సాధారణం. దానికి తగ్గట్టుగా ఎప్పటికపుడు స్థానికులు జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు.

శశాంక్ అనుకున్నట్లుగా తను భారతదేశం వెళ్ళడానికి టికెట్ మార్చి మొదటివారంలో బుక్ చేసుకున్నాడు. క్రొత్త ఏడాది న్యూ ఇయర్ ఫైర్ వర్క్స్ ఈసారి కాన్సిల్ చేసింది ఆస్ట్రేలియా ప్రభుత్వం ముందస్తు చర్యగా. చాలామంది కారులో దూరపు ప్రయాణాలు మానుకున్నారు. కొంతమంది తెలుగు స్నేహితులతో కలిసి న్యూఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు ఆరాధ్య కుటుంబం. పాశ్చాత్య దేశాలలో ఉన్న గమ్మత్తు అందరూ కలిసినపుడు విపరీతమైన ఆప్యాయతలతో పలుకరించుకుంటూ, సరదాగా విందు-వినోదాలతో గడిపేస్తారు. అలా పార్టీలకి హాజరైనపుడు వరుసగా చైన్ రియాక్షన్ లా రాబోయే పార్టీలు, ఫంక్షన్లకు ప్రణాళిక సిద్ధం చేసేసుకుని ఏరోజు ఎవరింట్లో కలుసుకోవాలో ఖరారు చేసేసుకుంటారు. ఒకరకంగా పరాయి దేశంలో బంధువులెవరూ లేకపోయినా ఆత్మీయులతో పెనవేసుకునే అనుబంధాలు. మానవసంబంధాలు చాలా సున్నితమైనవి.

సన్నటి తీగమీద ప్రయాణం ఇరువురి మధ్య అనుబంధం. సెల్ఫ్ ఇగోలు, ఒకరేమన్నా, పరాచికాలాడినా ఆ క్షణం తట్టుకుంటే ఆ బంధం విడదీయరాని పటిష్ఠమైన గట్టి చేంతాడులా అల్లుకుపోతుంది స్నేహబంధం. లేదంటే సన్నని తీగ లాగా విడిపోయి అక్కడితో తెగిపోవచ్చు.

మార్చిలో ఇండియా ట్రిప్ గురించి శశాంక్ తన స్నేహితులతో చెప్పగానే "నువ్వు ఏం అధైర్యపడకు. మేమంతా ఉన్నాం కదా! నీ పనులన్నీ చక్కబెట్టుకుని వచ్చేయ్. వెళ్ళేటపుడు కొన్ని పార్సిల్స్ ఇస్తాము, అక్కడ మా ఇంట్లో ఇవ్వాలి" అని ఫ్రెండ్స్ అనగానే సరేనన్నాడు శశాంక్.

మెల్లిమెల్లిగా పొదలలో పొగమంటల ఉధృతి తగ్గుముఖం పట్టసాగింది. వాతావరణం చల్లబడసాగింది. ఉగాది సంబరాలు ఎలా జరుపుకోవాలో, భారతదేశం నుంచి కళాకారులతో కార్యక్రమానికై సన్నద్ధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు ఆస్ట్రేలియా లో తెలుగు సంఘాలన్నీ.

ఆరాధ్యకు  ఇంటి పనులు, బయట ఉద్యోగ బాధ్యతలు, పిల్లల చదువులు, పార్టీలతో క్షణం తీరికలేకుండా రోజులు గడిచిపోతున్నాయి. వృత్తిరీత్యా కీలకమైన బాధ్యతలు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగి ఆరాధ్య. తనకంటూ కొన్ని తీరని కోరికలు ఏమంటే ఐ.టి ఉద్యోగుల్లా వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తూ ఇంటి పట్టునే క్రొత్తగా కట్టుకున్న స్వీట్ హోం లో ఎంజాయ్ చేయడం, ఆహారాన్ని తాజాగా వండుకుని, వేడిగా భుజించడం- కానీ ఎప్పుడు నెరవేరాలి కనుక. వీకెండ్ అనగానే రోజుకి రెండు, మూడు పార్టీలు. తను చేసే డ్యూటీలకు ఇంటినుంచి పనిచేయడానికి డిపార్ట్ మెంటు అవకాశం లేదనడంతో ప్రతిరోజు ఆదరా బాదరాగా తెల్లవారుఝామునే లేచి పని ప్రారంభిస్తుంది.. ప్రొద్దున్నే తీరికగా టీ కూడా త్రాగలేని పరిస్థితి ఆమెది. వెడుతూ కార్లో ఎబిసి న్యూస్ వినడం ఆమెకు అలవాటు. రేడియోలో వచ్చే డిస్కషన్స్ వింటూ ఆలోచనా పరిధిని పెంచుకుంటూ డ్రైవింగ్ ని చేయడం ఆనందంగా భావిస్తుంది ఆరాధ్య.

న్యూస్ వింటూ చైనాలో కరోనా అవుట్ బ్రేక్ ఒహానా నగరం అన్న వార్త వాల్యూమ్ పెంచి వినసాగింది.

"ఓ మై గాడ్! అదివరలో కలరా, మశూచి వంటి కొన్ని వ్యాధులు మహమ్మారిలా లక్షలలో ప్రాణాలను బలి తీసుకుంది. మళ్ళీ ఈ తెలియని వైరస్ ఏమిటిలా?" కోవిడ్ పేరు విని ఉలిక్కి పడింది ఆరాధ్య.

ఇక అక్కడినుంచి ప్రతిరోజు వార్తలలో కరోనా ఉధృతి పెరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలైన యూరోప్, అమెరికా లలో ప్రబలుతూండటం ప్రతివారిలో కలకలం రేపుతోంది.

ఆరాధ్య భర్తతో అంది, "ఏవండి, ఏమిటీ, ఈ కొత్త వైరస్ కరోనా జాబితాలో ఒక్కో దేశం చేరుతూంటే భయంగా ఉంది.

"నువ్వు అన్నిటికీ బెంబేలు పడతావు ఆరాధ్య, ఎక్కడ ఇటలీ, న్యూయార్క్, మనం ఉంటున్న సిడ్నీ చాలా దూరంలో ఉంది కాబట్టి మనం సురక్షితంగా ఉన్నాము."

"మీరు ఇండియా వెళ్ళే విషయం మరొకసారి ఆలోచించండి" అని ఆందోళనతో చెప్పింది.

ఆ సాయత్రం భారతదేశంలో ఉన్న తన అన్న, వదినలతో స్కైప్ కాన్ఫ రెన్స్ కాల్ లో అందరూ మాట్లాడుకుంటూ "పెళ్ళి కి నువ్వు వస్తున్నావు కదా శశాంక్. నువ్వు లేకపోతే సందడే ఉండదు" అన్నారు అంతా.

"ప్రస్తుతానికి వద్దామనే ఆలోచన, ఇదుగో ఈ కరోనా తీరు రోజుకోరకంగా మారుతోంది కదా!" సందిగ్ధంగా అని ఊరుకున్నాడు.

తరువార రోజు వర్క్ లో కరోనా కలకలం. సిడ్నీ లో కొన్ని ప్రాతాంలలో  కరోనా పాజిటివ్ నిర్ధారిత కేసులు వచ్చాయి అని బ్రేకింగ్ న్యూస్. ఎవరో ఇరాన్ నుంచి సిడ్నీ తిరిగివచ్చిన యువకుడు, అతనితో దగ్గరగా మసలుకున్నవాళ్ళకి కరోనా సోకింది అని తెలిసింది. ఆ వారాంతం ఆరాధ్య స్నేహితుల ఇంటికి భోజనానికి పిలిస్తే పిల్లలతో కలిసి అందరూ వెళ్ళారు. అక్కడ కూడా కోవిడ్ విషయాలే అందరూ మాట్లాడుకోసాగారు.

“నిన్న మా స్కూల్ మూసేసారు. స్కూల్ లో చదివే అబ్బాయి తల్లి నర్స్. ఆమె పనిచేసే ప్రదేశంలో రోగి ద్వారా ఆమెకి కరోనా సోకింది. పిల్లవాడికి కూడా రావడంతో స్కూల్ మూసేసి, పూర్తిగా సానిటైజర్స్ తో శుభ్రం చేస్తున్నారుట”. అని తన స్నేహితురాలు చెపుతుంటే అందరూ అదుర్దాగా వినసాగారు.

ఎక్కడైనా కరోనా పాజిటివ్ కేసు గురించి తెలియగానే ఆరోగ్యశాఖలో ఉండే పారామెడికల్ సిబ్బంది ఎవరిద్వారా వ్యాధి సంక్రమించిందో ట్రేస్ చేసి ఆ ప్రదేశాలవారిని అప్రమత్తం చేస్తూ హోమ్ ఐసోలేషన్ లో ఉండాలని ఆదేశాలు నిర్దేశిస్తున్నారు. ఆ సాయంత్రమే వార్తలలో కొన్ని ప్రదేశాలలో లాక్ డౌన్ విధించారు. కేవలం అత్యవసర సేవల విభాగాలలో పనిచేసే వారు మాత్రమే బయటకు వెళ్ళాల్సి ఉంటుంది.

ప్రతివారు వార్తలు వచ్చే వేళకి విధిగా చూస్తూ నిబంధనలను పాటించసాగారు. అన్నిచోట్ల ప్రపంచమంతా కరోనా చావు కబుర్లతో గగ్గోలుగా ఉంది. అమెరికాలో న్యూయార్క్ సిటీ, ఇటలీ అనేక దేశాలలో కోవిడ్ కి విరుగుడు లేక హాస్పిటల్స్ అన్నీ హాహా కారాలతో దద్దరిల్లసాగాయి.

ఆరాధ్య పిల్లల స్కూల్ కి ఫోన్ చేసి ఇంటినుంచే ఆన్లైన్ క్లాసెస్ హాజర్ అవుతారని కన్ ఫర్మ్ చేసింది, ఎందుకంటే అప్పటికి ప్రభుత్వం స్కూల్స్ యధావిధిగా నడుస్తాయి, లేదంటే విద్యా సంవత్సరం వృధా అవుతుంది. తల్లిదండ్రులకే వదిలేస్తున్నాము పంపుతారో లేదో. నేనైతే మా పిల్లలను స్కూల్ పంపుతున్నాను అని ఆస్ట్రేలియా ప్రధాని నొక్కి వక్కాణించారు. ఐతే చూస్తూ, చూస్తూ ఉండగానే కరోనా ప్రతి చోట కేసులు ఎక్కువ కావడంతో ఇకపై పార్టీలకు, ఇళ్ళకు వెళ్ళడం నిషేధించారు. జాతీయ, అంతర్జాతీయ సరిహద్దులు, ప్రయాణ రాకపోకలు కూడా ఆపేసారు. పిల్లలకు స్కూల్ టెర్మ్ హాలిడేస్ తరువాత, అంతర్జాలంద్వారా తరగతులు నిర్వహించారు.

అదివరకు కేవలం ఐటి ఉద్యోగులు ఇంటినుంచి ఉద్యోగం చేసుకునే సదుపాయం, ఇప్పుడు ప్రపంచంలో అన్నిచోట్ల గృహనిర్బంధంలో ఉంటూ, ఇంటినుంచి పనులు చేసుకుంటున్నారు. కానీ కొన్ని సంస్థలు అర్ధాంతరంగా మూతబడి, చాలామందికి ఉద్యోగాలు పోయాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం జాబ్ కీపర్ పేమెంట్ పేరుతో వ్యాపారస్థులకు, కంపెనీలకు ఉద్యోగులకు కొంత ఆదాయం ఇచ్చే పథకం, జాబ్ సీకర్ పేమెంట్స్ ఉద్యోగం లేనివారికి కరోనా పేండమిక్ కారణంగా, కొన్ని నెలలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. పబ్లిక్ యంత్రాంగం ఎడతెరిపి లేకుండా ఫోన్ ద్వారా ఆస్ట్రేలియా వాసులకు సేవలు అందించాల్సి వచ్చింది.

ఆరాధ్య ప్రభుత్వ ఉద్యోగి కావటంతో, ఇంట్లోను, అటు ఉద్యోగ పనులతో రోజుకు 16 గంటలు యంత్రంలా మారిపోయింది. భారతదేశం వెళ్ళాలనుకున్న శశాంక్ ప్రయాణం కూడా రద్దయింది. అక్కడ జరగాల్సిన అన్నగారి అబ్బాయి పెళ్ళి కూడా ఆగిపోయింది. ఎప్పటినుంచో తెలుగు సంఘాలు తర్జనభర్జన పడుతూ ఉగాది సంబరాలు జరుపుదామనుకుంటున్న కార్యక్రమాలు పూర్తిగా రద్దయ్యాయి. నిశ్శబ్దంగా శార్వరి తెలుగు సంవత్సరం పేరుకు తగ్గట్లు చీకటిలాగ ప్రవేశించింది.

స్నేహితుల ఇళ్ళకి రాకపోకలు లేకపోవడంతో ఇంటర్నెట్ లో జూమ్ ద్వారా కబుర్లు, కాలక్షేపం మీటింగ్ లు ఎక్కువైపోయాయి. క్షణం తీరిక లేకుండా ఒకపక్క కొంతమందైతే, మరో ప్రక్క కరోనా బాధితులు, చనిపోతున్న వారి సంఖ్య ప్రపంచంలో కోట్లకి చేరుకుంటోంది. రోజు రోజు కి పెరుగుతున్న రోగులకు బెడ్స్ లేక ఆసుపత్రుల సిబ్బంది తలలు పట్టుకుంటూ, రాత్రిబగళ్ళూ పనిచేస్తూనే ఉన్నారు.

“ఎవడో కుళ్ళు, కుతంత్రంతో ఒక సూక్ష్మజీవి ని ప్రపంచం మీదకి వదిలితే, అమాయక జనం బలి అయిపోతున్నారు. ఆఖరికి భారతదేశానికే వజ్రంలా భాసిల్లే అపురూప గాయకుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం కర్తవ్య నిర్వహణ కు కట్టుబడి, కరోనాబారిన పడి, ప్రాణాలు విడవడం ప్రపంచంలో సంగీతాభిమానుల హృదయాలను కలచివేసింది.

"ఆగేనా ఈ కరోనా మరణాలు వ్యాక్సిన్ తోనైనా, ప్రపంచ శాంతి విస్తరించేనా కలతలు కల్లోలాలు మాయమై"

ఆరాధ్య ప్రతి రోజు జరుగుతున్న విపరీత పరిణామాలు చూస్తూ, వింటూ కరోనా జర్నల్ గా, బుష్ ఫైర్స్ తో మొదలైన క్రొత్త సంవత్సరం, ఆ మంటల జ్వాలా చల్లారాయనుకుంటే, వెనువెంటనే ఇలా ఈ కరోనాతో ఆగని మరణాల వరకు అన్ని విషయాలు అందులో పొందుపరచింది. 2019 సంవత్సరం తరువాత 2020, ఇరవై అంకె రెండుసార్లు కనిపిస్తున్నా, మరింకే ప్రత్యేకత లేకుండా, ముఖం చూపకుండా, మాస్క్ తో వెళ్ళిపోయింది.

మనసులో అనుకుంది డిశెంబర్ 31 వ తేదీ ఆ ఏడాది ఆఖరి రోజున 'కరోనాతో కనిపించని 2020 వ సంవత్సరం' ఇదే అని.

❖❖❖❖❖






❖❖❖❖❖




SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
Visit our store for
Weekly specials
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

# మహిమ సీరియల్ తొమ్మిదవ భాగం

-శ్రీమతి డి. కామేశ్వరి, హైద్రాబాద్



మహిమ పనిలో చేరి నెలరోజులయింది. ఆఫీసు వాతావరణం అలవాటయింది. అక్కడి పనితీరు కూడా తెలిసింది. ఇచ్చిన ప్రకటనలకి భావయుక్తమైన, క్రిస్పీ, స్పార్క్ ఉండేలా తయారుచేసే మహిమ క్యాప్షన్స్, విశాల్‌కి బాగా నచ్చేవి. ఆమెలో భావుకత, అది మాటల్లో చెప్పగలిగే నైపుణ్యం - ఆ యాడ్స్ ప్రేక్షకులను, పాఠకులను ఆకట్టుకుంటున్నట్టు రిపోర్ట్స్ రావడం కంపెనీకి అస్సెట్ అయింది. మహిమకి ఏదన్నా పని ఇస్తే అది పూర్తి చేసేవరకు ఆలోచనలను చెదరనీయని ఏకాగ్రత, పట్టుదల మీనన్‌కీ అర్థమైంది. ఒకసారి విశాల్ దగ్గర ఆ ప్రసక్తి తెచ్చాడు. విశాల్ కూడా అంగీకరిస్తున్నట్టు తల ఊపాడు. ఈ మధ్య ఒకటి రెండు కొత్త ప్రకటనలకి ఆమె ఇచ్చిన క్యాప్షన్స్ వెరైటీగా ఆకట్టుకునేటట్టున్నాయి.

“గులాబీలాంటి సౌకుమార్యం మీ సొంతం చేసుకోవాలనే మీ కలని కలలా మిగలనివ్వద్దు. రోజా సబ్బుతో మీ కల నిజం చేసుకోండి”.

“నోరు తెరిస్తే ముత్యాలు రాలుతాయేమో అనుకోవాలి, పళ్లు కాదు అందానికి భరోసా ఇచ్చే మా పౌడరు”.

“మీ ఆరోగ్యం మాకు మహాభాగ్యం ... 'మా మూలికా లేహ్యం' మీ ఆయుష్షుకి గ్యారెంటీ ఇస్తుంది” లాంటివి కొత్తగా ఉండి, ప్రకటనలను ఇచ్చే కస్టమర్లను కూడా ఆకట్టుకున్నాయి. కస్టమర్లనే కాదు, చదివిన అందరినీ ...

విశాల్ ఆ రోజు ఇంట్లో ఉదయం కాఫీ తాగుతూ, మహిమ రాసిన ఓ క్యాప్షన్ గురించి చెప్తూ, అదే మాట అన్నాడు. “డాడీ ! మహిమ క్యాప్షన్స్ కొత్త రకంగా ప్రెజెంట్ చేస్తోంది. చూశారా ?” అన్నాడు పేపర్లో వచ్చిన ప్రకటన చూపిస్తూ.

అవినాష్ తల ఊపాడు. “అవును ఇంటర్వ్యూలోనే అనిపించింది పొటెన్సీ ఉన్న కాండిడేట్ అని” అన్నాడు అవినాష్.

“ఈ అమ్మాయికి క్రియేటివ్ సైడ్ కాక, విజువల్స్ సైడ్ కూడా ... అంటే కెమెరా ఏంగిల్స్, ప్లేస్‌మెంట్, షాట్ డివిజన్ వగైరాల మీద కూడా నాలెడ్జ్ ఉంది.

"ఎలా తెలుసు" ?

"మన చీరల యాడ్ షూట్ అప్పుడు మహిమ షూటింగ్ స్పాట్‌కి వెళ్ళడానికి పర్మిషన్ అడిగింది. వెళ్ళి మూడు నాలుగు షాట్స్ ఎలా తీస్తే బాగుంటాయో సూచించిందట. కెమెరామేన్ రఘు చెప్పాడు".

"అలాంటప్పుడు తనకు ఇంటరెస్ట్ ఉంటే చిన్న ఛాన్స్ ఇచ్చి చూద్దాం. డెరెక్షన్‌కి. మనమూ కొత్తవారిని తయారుచేసుకోవాలి గదా ! ఏదన్నా ఆమె ఇంటరెస్ట్ చూసిన యాడ్‌కి ఛాన్స్ ఇచ్చిచూడు" అన్నాడాయన.

తల ఊపాడు విశాల్.

ఇద్దరి సంభాషణ విన్న వినోద్ "ఎవరి గురించి మీరు మాట్లాడుతున్నారు"? కుతూహలంగా అడిగాడు పేపరులోంచి చూస్తూ.

విశాల్ తండ్రి వంక చూశాడు. అవినాష్ ముభావంగా "మహిమ అని క్రియేటివ్ అసిస్టెంట్" అన్నాడు. వినోద్ ఇదివరకటి వినోద్ కాదు. పూర్తిగా మారిపోయాడని ఆయనకి తెలుసు. అయినా మహిమ లాంటి అమ్మాయి ... అన్నివిధాల ఆకర్షించగల అమ్మాయి అతని కంటపడితే ... మళ్ళీ ... లేదు లేదు ... వినోద్‌లో గత ఏడాది నుంచి చాలా మార్పు వచ్చిందని తెలిసినా, అవినాష్ ఆలోచనలు అలా సాగుతూనే ఉన్నాయి.

నిజంగానే వినోద్ ఇదివరకటివాడు కాదు. ఒక ఆరు నెలలు ... వినోద్ జీవచ్ఛవంలాగే బతికాడు. ప్రీతి చేసిన అవమానం తట్టుకోలేక, ఇంట్లో భార్య సూటిపోటి మాటలతో తూట్లు పొడుస్తుంటే, అడుగడుగునా హీనాతిహీనంగా కుటుంబ సభ్యుల ముందు, ఆఖరికి పనివాళ్ల ముందు కూడా తీసిపారేస్తుంటే, తల ఎత్తలేక, జవాబిచ్చే ధైర్యం లేక, తలదించుకుని వెళ్లిపోయేవాడు. రోజులో మూడొంతుల టైము ఆఫీసులో ఉంటూ నిద్ర సమయానికి దొంగలా వచ్చి తిని పడుకునే కొడుకుని చూస్తే తల్లి తండ్రి తల్లడిల్లిపోయేవారు. కొడుకు చేసింది తప్పే. కానీ ఇంతటి కఠిన శిక్షా దానికి ? ఓ పక్క ప్రీతి, రెండో పక్క

భార్య చేసిన అవమానంతో అతనికి స్త్రీ జాతి అంటేనే అసహ్యం పుట్టిందని, విరక్తి కలిగిదని అవినాష్‌కి తెలుసు. కాలమే గాయాన్ని మాన్పుతుందని ఊరుకోలేక, ఓ రోజు కొడుకు ఇంట్లో లేని సమయంలో కోడలికి నచ్చచెప్పేందుకు ప్రయత్నించాడు. కానీ మామగారు అని కూడా లేకుండా, 'ఇంత జరిగినా నన్నే అంటారా' అని దులిపి పారేసింది. వియ్యంకుడితో మాట్లాడి చూద్దాం అనిపించి మాట్లాడితే ... ఆయన, 'దాని బాధ మీకర్థం కాదా ? మీకు మీ కొడుకెంతో, నాకు నా కూతురూ అంతే. దానికి ఆ బిడ్డే గనుక లేకపోతే దాన్ని ఆ కొంపనుంచి ఎప్పుడో నా ఇంటికి తీసుకొచ్చేవాడిని' అని నోరు మూయించాడు. 'మీరు చేయలేని పని నేను చేసి నా కూతుర్ని కాపాడుకున్నాను. ఇంటిపెద్దగా మీరేం చేశారు ? అన్నీ తెలిసి ఊరుకున్నారు' అని వాతపెట్టాడు. కొడుకు ఇంక జన్మలో ఆడదానివైపు వెళ్లడని, ఎవరినీ నమ్మడని ఆయనకి నమ్మకం. ప్రీతి మీద దాడి, జైలు కబురు విన్న అందరూ ఇది ఎవరు చేశారో తెలియక, నింద తమ మీద పడడంతో ఆఫీసులో తలెత్తుకోలేని పరిస్థితి ఏర్పడింది. కాని నాలుగైదు రోజుల తరువాత, సుస్మిత ఆవేశపు క్షణాలలో నోరు జారి 'మా నాన్న నాకు అండగా నిలబడ్డారు కనుక న్యాయం జరిగింది. లేకపోతే మీరంతా చోద్యం చూస్తూ నిలబడేవారు' అన్న మాటతో నిజం తెలిసి విస్తుపోయారు. అంత అవమానభారంలోనూ వినోద్, ప్రీతికి జరిగిన పరాభవం విని విచలితుడయ్యాడు. ప్రీతి తొందరపడింది. తనమీద నమ్మకం పోగొట్టుకుని విచక్షణ కోల్పోయి ప్రవర్తించింది. ఇంత అరాచకంగా ఓ అమ్మాయిని శిక్షించడం, ఆఫీసులో అమ్మాయిలంతా అతన్ని బెరుగ్గా చూడడం తనను చూసి తప్పుకు తిరగడం, ఆఫీసు పనిమీద మాట్లాడినా బిక్కుబిక్కుమంటూ చూడడం ... అందరూ ఈ సంఘటనకి ఎంత భయపడ్డారో తెలిసి ఎవరికీ మొహం చూపలేక, షూటింగులప్పుడు సెట్‌మీదకి వెళ్లడం మానేశాడు. పూర్తయ్యాక విజువల్స్ తెప్పించుకుని చూసి మార్పులు చేర్పులు చెపుతూ వీలయినంతవరకు రూముకే పరిమితమయ్యాడు.

అలాంటి వినోద్ ఇన్నాళ్ల తరువాత మహిమ గురించి చెప్పుకుంటుంటే వివరం అడగడం, అవినాష్‌కే కాస్త ఆశ్చర్యం అనిపించింది.

✲ ✲ ✲

"సీమా, ఆఫీస్ స్టాఫ్‌లో సగం మంది అమ్మాయిలున్నారు. మనం పురుషుల మధ్య స్నేహబాంధవ్యాలతో, సహృద్భావ వాతావరణంలో, ఒక కుటుంబంలా వెలగలేమా ? స్త్రీ పురుషుల మధ్య స్నేహం ప్రేమలోకి దించుతుందనే రూలు మారదా ఎప్పటికీ ? ఆడపిల్లలు మగవారి ప్రేమ మాటలకి మోసపోతూనే ఉంటారా"? మహిమ కాస్త ఆవేశం, ఆవేదన కలిపి అంది ఆ రోజు ఆఫీసులో లంచ్ చేస్తున్నప్పుడు సీమ.

"నువ్వు ఇంకా అవే ఆలోచనల్లో ఉన్నావా ? ఫర్‌గెట్ ఇట్ ! కొన్నాళ్లు మేము ఎంత బాధపడ్డామో ... ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. కాలం గాయాన్ని మాన్పుతుంది. అలాగే ప్రకృతి నైజం మారదు కదా ! ఎంత చదివినా, ఉద్యోగా లేలినా, స్త్రీ పురుష ఆకర్షణ ఎలా పోతుంది ? కాస్త తెలివైన అమ్మాయిలు ఒకటి రెండుసార్లు అన్ని కోణాల నుంచి ఆలోచిస్తారు. చూడు మహిమ ... ముఖ్యంగా పరిస్థితులు అలా తోసుకొస్తాయి. ఒక మధ్యతరగతి అమ్మాయి ఉద్యోగం కోసమో, బాస్‌ని ఇంప్రెస్ చేసి లాభపడ్డానికో, పేరు తెచ్చుకుని నిలబడడానికో ... తమ అవసరాల కోసం కొంతమంది, ప్రేమను నమ్ముకుని కొంతమంది ... ఇలా రకరకాలుంటారు. అన్నింటికి మగవాళ్లనే తప్పుపట్టలేం. ఆకర్షించడం దీపం లక్షణం, వెలుగు దరిచేరడం భ్రమర లక్షణం. తప్పదు ... జీవితం అంటే ఇదే" !

"అవుననుకో. కనీసం ఒకే ఆఫీసులో పనిచేస్తున్న మనలో మనమన్నా ఆకర్షణకు లొంగకుండా జాగ్రత్తలు తీసుకోలేమా ! ఈ ఫ్యాషన్ వరల్డ్, యాడ్ వరల్డ్‌లో ఉండే ఆకర్షణలకు, ప్రలోభాలకు లొంగకుండా ... మన బాస్‌లు మనల్ని

లొంగదీసుకునే ప్రయత్నాలు చేయకుండా ... మనం ఏమీ చేయలేమా" ? సాలోచనగా అన్నది మహిమ.

"ఏమిటి నీ వెర్రి ? మనం చెప్పిందే తెలీదనా అందరికి. అన్నీ తెలిసే ఆ టైము వచ్చేసరికి ఎవరి కారణాలతో వారు మెట్లమీద జారుతుంటారు" సీమ విరక్తిగా అంది.

మహిమ మౌనం దాల్చింది. ఆమె ఏదో ఆలోచిస్తోందని అర్థమై "టేకిట్ ఈజీ మహీ ..." అంది టిఫిన్ బాక్స్ మూతపెడుతూ.

✳ ✳ ✳

ఆ రోజు రాఖీపూర్ణిమ. మహిమ క్రియేటివ్ సెక్షన్‌లో ఉన్న అమ్మాయిలతో కలిసి వినోద్ రూమ్‌లోకి వెళ్లింది. అంతమంది అమ్మాయిలు తన గదిలోకి రావడం చూసి ఆశ్చర్యంగా, కాస్త గాభరాగా వినోద్ తడబడుతూ, "ఎస్ ... !" అన్నాడు. మహిమ ముందుకు వచ్చింది. "సార్, ఈ రోజు రాఖీ పండగ కదా ... మేమందరం మీకు రాఖీ కట్టాలని వచ్చాం. ఇఫ్ యూ పర్మిట్ ..." అంటూ హారతి పళ్లెం పట్టుకుంది. ఇంకో అమ్మాయి స్వీట్లు పట్టుకుని నిలబడింది. వినోద్ ముందు బిత్తరపోయాడు. తరువాత తేరుకుని రిలీఫ్‌గా ఫీలయి, అతని మొహంలో ఆనందం తొంగిచూసింది. "ఈజిట్ ! యూ ఆర్ ఆల్ వెల్‌కం ! రండి లోపలికి. అఫ్‌కోర్స్, నాకు చాలా సంతోషంగా ఉంది. మీరంతా ఇంత ఆప్యాయంగా వచ్చి రాఖీ కడతానంటే వద్దంటానా ..." అంటూ చేయిచాపాడు. "సార్ ! ఇక్కడ పనిచేస్తున్న అమ్మాయిలు, అబ్బాయిలు అంతా ఒక కుటుంబానికి చెందినవాళ్లం. 'జైన్స్ అండ్ సన్స్' కుటుంబం మనది. మా అందరికి సోదరులు మీరు. ఈ రోజు నుంచి మమ్మల్ని మీ స్వంతచెల్లెళ్లలా భావించమని కోరుతూ రాఖీ కడుతున్నాం" అంటూ అతనికి బొట్టు పెట్టి, హారతిచ్చి రాఖీ కట్టింది మహిమ అందరికంటే ముందుగా. నోట్లో చిన్న స్వీట్ ముక్క పెట్టింది. "థాంక్ యూ సార్" అన్న మహిమతో.

"రాఖీ కట్టి సార్ ఏమిటి" ? వినోద్ నవ్వుతూ చలాకీగా అన్నాడు. "ఓకే భయ్యా" అంది మహిమ చనువుగా. వినోద్ చటుక్కున జేబులో చేయిపెట్టి చేతికందిన ఐదువందల రూపాయల నోటు మహిమ చేతిలో పెట్టాడు.

"ఇది వద్దు సార్, మీ అభిమానం చాలు" మహిమ మొహమాటంగా అంది.

"ఇది మా సంప్రదాయం. రాఖీ కట్టిన చెల్లెలికి బహుమతి ఇవ్వక తప్పదు" అన్నాడు వినోద్. "థాంక్ యూ సార్" ! అంటూ మహిమ పక్కకు తప్పుకుని, "మీరు ... వరసగా అందరూ కట్టండి" అంది. ముప్పైమంది అమ్మాయిలు ముందుకు వచ్చి వినోద్‌కి రాఖీలు కట్టారు. జేబులో డబ్బు అయిపోతే 'జస్ట్ ఎ మినిట్' అంటూ ఫోన్‌చేసి అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ నుంచి డబ్బు తెప్పించాడు. అందరికీ సమంగా ఇచ్చాడు. "థాంక్‌యూ ! ఈ రోజు నాకు దేవుడు చాలా గొప్ప బహుమతి ఇచ్చాడు. ఇంతమంది చెల్లెళ్ళు దొరకడం నా అదృష్టం. ఇది ఎవరి ఆలోచనో గాని రియల్లీ ఐయామ్ గ్రేట్‌ఫుల్ టు ఆల్ ఆఫ్ యూ ..." నిజాయితీగా అన్నాడు.

"మహిమ ! మహిమకు వచ్చిన ఆలోచనే ఇది" ! అన్నారు అందరూ ముక్త కంఠంతో.

వినోద్ "ఓ ... మహిమ అంటే మీరేనా ? హ్యాపీ టు మీట్ యూ. మీ గురించి విన్నాను" అన్నాడు మహిమని ప్రశంసాపూర్వకంగా చూసి.

"ఇది మంచి ఆరంభం. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అమ్మాయిలు, అబ్బాయిలకు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని పెంచుదాం !" అన్నాడు వినోద్.

"థ్యాంక్యూ సార్ !" సంబరంగా అన్నారు. "ఓకే సార్ ! గుడ్ డే ..." అంటూ ఎవరి సీట్లవైపు వారు వెళ్లారు.

* * *

**(సశేషం)**

❖❖❖❖❖

# సమస్యా పూరణము – నేను పూరించిన కొన్ని సమస్యలు

- శివప్రసాద్ చావలి, సిడ్నీ

**సమస్య: ధర్మము వీడు వారలకు తప్పక కల్గును శాంతి సౌఖ్యముల్**

ధర్మపరాయణంబది ప్రధానము జీవుడు ముక్తి నొందగన్
కర్మలనాచరింప తమ కర్తృత భాద్యత నిర్వహించుచున్
ఓర్మి కొలంది యత్నమున మోక్షము పొందగ నెంచి వ్యర్థమౌ
ధర్మము వీడు వారలకు తప్పక కల్గును శాంతి సౌఖ్యముల్

**సమస్య: వడ్డనచేయువాడు పగవాడు తినందగు నిర్భయంబుగన్**

వెడ్డుగనెంచరాదు మరి వైదిక ధార్మికు డాచరించగన్
దొడ్డగుణంబుగన్ ప్రియముతోడ విరోధియు నేగుదెంచినన్
ఒడ్డిక చేతబూని నడుమొంచుచునర్పణ చేయువేళనన్
వడ్డనచేయువాడు పగవాడు తినందగు నిర్భయంబుగన్

**సమస్య: ఆయుర్వృద్ధికి యిడతగు హాలాహలమున్**


చేయగ రసనపు విరుగుడు
కాయంబున రాచపుండు కనపడి నంతన్
ఖాయంబుగాదు మృత్యువు
ఆయుర్వృద్ధికి యిడతగు హాలాహలమున్

**సమస్య: మంచివారికి యెంచి చూడగ మంచి రోజులు రావులే**

ఇంచుకైనను సంశయంబది యేల? కారణ శోధకుల్
సంచితంబుగ నిర్వహించిన జన్మ కర్మల శిక్షకున్
కొంచెమైన చలించకుందురకో! అహో! జన భావనన్
మంచివారికి యెంచి చూడగ మంచి రోజులు రావులే

(పై పూరణలు శనివారాలు వరుసగా ది. 16.11.2019, 30.11.2019, 25.01.2020 మరియు 01.02.2020 లలో ఉదయం 7.30 గం. లకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర సమర్పిత సమస్యాపూరణ కార్యక్రమములో ప్రసారిత మైనవి)

❖❖❖❖❖



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times - Standard or Daylight Savings Time (AEST/AEDT) as applicable in Australia.

## ఏప్రిల్ 2021

శార్వరి ఫాల్గుణ బ చవితి నుండి ప్లవ చైత్ర బ తదియ

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>R - 16:30 to 18:30 | సెలవు దినాలు<br>02 - గుడ్ ఫ్రైడే<br>05 - ఈస్టర్ మండే<br>13 - ప్లవ ఉగాది<br>21 - శ్రీ రామ నవమి<br>26 - ఏంజాక్ డే<br>27 - హనుమజ్జయంతి | **4** AEST ఆరంభం<br>బ సప్తమి 8:38<br>మూల 7:7<br>వర్జ్యం 5:36 వ 7:7<br>వర్జ్యం 16:32 వ 18:6 | **11**<br>బ చతుర్దశి 10:27<br>ఉత్తరాభాద్ర 13:33<br>వర్జ్యం లేదు | **18**<br>శు పంచమి 0:58<br>మృగశిర 7:7<br>వర్జ్యం 16:22 వ 18: 8 | **25**<br>శు త్రయోదశి 20:36<br>ఉత్తర 8:51<br>వర్జ్యం 16:22 వ 17:48 |
| **సోమ**<br>R - 7:30 to 9:30 | సిడ్నీ<br>సూర్య ఉ అ<br>1 7:07 18:50<br>8 6:12 17:41<br>15 6:17 17:32<br>22 6:22 17:25<br>29 6:28 17:16 | **5**<br>బ అష్టమి 7:26<br>పూర్వాషాఢ 6:39<br>వర్జ్యం 14:38 వ 16:14 | **12●**<br>బ అమావాస్య 12:24<br>రేవతి 16:2<br>వర్జ్యం 2:47 వ 4:33 | **19**<br>శు షష్ఠి 3:2<br>ఆరుద్ర 9:33<br>వర్జ్యం 22:28 వ 0:11 | **26●**<br>శు చతుర్దశి 17:7<br>హస్త 6:20<br>వర్జ్యం 13:26 వ 14:51 |
| **మంగళ**<br>R - 15:00 to 16:30 | మెల్బోర్న్<br>సూర్య ఉ అ<br>1 7:33 19:13<br>8 6:40 18:03<br>15 6:46 17:53<br>22 6:52 17:44<br>29 6:59 17:35 | **6**<br>బ నవమి 6:43<br>ఉత్తరాషాఢ 6:37<br>వర్జ్యం 10:41 వ 12:19 | **13** చైత్రం<br>శు పాడ్యమి 14:40<br>అశ్విని 18:49<br>వర్జ్యం 14:21 వ 16:9 | **20**<br>శు సప్తమి 4:25<br>పునర్వసు 11:23<br>వర్జ్యం 19:47 వ 21:27 | **27**<br>శు పూర్ణిమ 13:24<br>చిత్ర 3:37<br>వర్జ్యం 8:31 వ 9:55 |
| **బుధ**<br>R - 12:00 to 13:30 | వేసవి సమయాంతం<br>ఆది వారం<br>04 ఏప్రిల్ 2021 | **7**<br>బ దశమి 6:37<br>శ్రవణం 7:4<br>వర్జ్యం 11:15 వ 12:55 | **14**<br>శు విదియ 17:15<br>భరణి 21:57<br>వర్జ్యం 5:40 వ 7:29 | **21**<br>శు అష్టమి 5:7<br>పుష్యమి 12:34<br>వర్జ్యం లేదు | **28**<br>బ పాడ్యమి 9:44<br>స్వాతి 0:39<br>విశాఖ 21:43<br>వర్జ్యం 5:34 వ 6:58 |
| **లక్ష్మి**<br>R - 13:30 to 15:00 | **1** ఫాల్గుణం<br>బ చవితి 16:26<br>విశాఖ 12:51<br>వర్జ్యం 16:31 వ 17:59 | **8**<br>బ ఏకాదశి 6:56<br>ధనిష్ఠ 8:8<br>వర్జ్యం 15:44 వ 17:26 | **15**<br>శు తదియ 19:51<br>కృత్తిక పూర్తి<br>వర్జ్యం 11:30 వ 13:19 | **22**<br>శు నవమి 5:2<br>ఆశ్లేష 12:47<br>వర్జ్యం 1:29 వ 3:6 | **29**<br>బ విదియ 6:5<br>అనురాధ 19:4<br>వర్జ్యం 1:16 వ 2:42 |
| **శుక్ర**<br>R - 10:30 to 12:00 | **2**<br>బ షష్ఠి 11:22<br>జ్యేష్ఠ 9:15<br>వర్జ్యం లేదు | **9**<br>బ ద్వాదశి 7:41<br>శతభిషం 9:30<br>వర్జ్యం 16:22 వ 18:5 | **16**<br>శు చవితి 22:32<br>కృత్తిక 1:3<br>వర్జ్యం 19:6 వ 20:55 | **23**<br>శు దశమి 4:1<br>మఖ 12:10<br>వర్జ్యం 0:28 వ 2:2<br>వర్జ్యం 19:44 వ 21:15 | **30**<br>బ తదియ 2:39<br>బ చవితి 23:40<br>జ్యేష్ఠ 16:41<br>వర్జ్యం 0: 7 వ 1:33 |
| **శని**<br>R - 09:00 to 10:30 | **3**<br>షష్ఠి 11:22<br>జ్యేష్ఠ 9:15<br>వర్జ్యం లేదు | **10**<br>బ త్రయోదశి 8:57<br>పూర్వాభాద్ర 11:16<br>వర్జ్యం 21:46 వ 23:32 | **17**<br>శు పంచమి పూర్తి<br>రోహిణి 4:8<br>వర్జ్యం 10:26 వ 12:14 | **24**<br>శు ఏకాదశి 2:9<br>శు ద్వాదశి 23:38<br>పుబ్బ 10:52<br>వర్జ్యం 17:28 వ 18:56 | బడి సెలవులు<br>NSW - 05 Apr to 16 Apr<br>VIC - 02 Apr to 18 Apr |

namostu ramaya salakshmanaya devyaicha tasyai janakatmaManmadhai |
namostu rudrendra yamanilebhyo namostu chandrarka marudganebhyaha ||

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

**చిత్రం: పడమటి సంధ్యారాగం**

**సంగీతం: యస్.పి.బాలసుబ్రహ్మణ్యం**

**పాడినవారు: యస్.పి.బాలు, యస్.పి. శైలజ**

పిబరే రామరసం రసమే పిబరే రామరసం

పిబరే రామరసం రసమే పిబరే రామరసం

జనన మరణ భయ శోక విదూరం

సకల శాస్త్ర నిగమాగమ సారం

జనన మరణ భయ శోక విదూరం

సకల శాస్త్ర నిగమాగమ సారం

జనన మరణ భయ శోక విదూరం

సకల శాస్త్ర నిగమాగమ సారం

పిబరే రామరసం రసమే పిబరే రామరసం

పిబరే రామరసం రసమే పిబరే రామరసం

శుద్ధ పరమహంస ఆశ్రమ గీతం

సుఖ శౌనక కౌశిక ముఖ పీతం

శుద్ధ పరమహంస ఆశ్రమ గీతం

సుఖ శౌనక కౌశిక ముఖ పీతం

శుద్ధ పరమహంస ఆశ్రమ గీతం

సుఖ శౌనక కౌశిక ముఖ పీతం

పిబరే రామరసం రసమే పిబరే రామరసం

పిబరే రామరసం రసమే పిబరే రామరసం

రామరసం రామరసం....

https://www.youtube.com/watch?v=7WMGnFEpheA

❖❖❖❖❖

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

# INDAUS IMMIGRATION

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

## What we do for Students

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***


Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com




SYDNEY TELUGU ASSOCIATION



# బాలవాహిని

డా॥ మీగడ రామలింగస్వామి — సాహిత్యాణిముత్యాలు

## 30. కందుకూరి వీరేశలింగం



నాటకం, మాతృభాష
సంఘ సంస్కరణలకు
అన్నింటా ఆద్యుడవై
ఆంధ్రావని నలరించిన
కందుకూరి! వందనం!
అభినందన చందనం!

★ జననం :- 1848 ఏప్రిల్ 16, రాజమండ్రి.

★ స్త్రీ విద్యకోసం కృషి చేశారు.

★ గొప్ప అధ్యాపకుడు, హేతువాది.

★ వివేకవర్థిని పత్రిక స్థాపించారు.

★ మొదటిగా వితంతు వివాహం జరిపించారు.

★ తెలుగులో తొలి నవల రాజశేఖర చరిత్రం రాశారు.

★ బ్రిటీష్‌వారు 'రావుబహద్దూర్' బిరుదిచ్చారు.

★ మూఢ విశ్వాసాలు ఖండించారు.

★ నాటకాలను విద్యార్థులచే వేయించారు.

★ యుగకర్తగా గద్యతిక్కనగా ప్రసిద్ధిపొందారు.

★ 130 కి పైగా గ్రంథాలు రాశారు. 11 సంపుటాలు.

★ తొలి బాల బాలికల పాఠశాలలు ప్రారంభించారు.

★ తొలి తెలుగు నవల, ప్రహసనం, తొలి నాటక దర్శకుడు, ప్రదర్శన కారుడూ ఆయనే. అందుకే ఆయన పుట్టినరోజు, తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

★ 20 దాటి తాళపత్ర గ్రంథాలను ముద్రణ చేయించారు.

★ నిర్యాణం :- 1919 మే 27.

సూక్తి :- దయకు నిలయమ్ములౌదురు తరుణులిందు! 35

❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au

❖❖❖❖❖


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au


TELUGU ASSOCIATION INC.
UPCOMING EVENTS 2021
01 MAY
TELUGU SENIORS EVENT
DISCUSSION TOPIC : SENIOR HOUSING
NORTH ROCKS SENIOR CITIZENS CENTRE, FARNELL AVENUE, NORTH ROCKS,2151
FROM 4PM - 8PM
23 MAY
VANITHA MANDALI FUNDRAISING EVENT
A NSWCC initiative
FROM 10.30AM - 4PM
ROSELEA COMMUNITY HALL
645-671 PENNANT HILLS RD,
BEECROFT NSW 2119
TICKETS
Family of 4- $50 (children under 5 free)
Adult: $15 (18+) , Child: $10
Ticket includes entertainment, entree and lunch
27 JUN
TELUGU BADI
MID YEAR CELEBRATIONS
Details to be shared soon
CONTACT:EC@SYDNEYTELUGU.ORG
Don't Miss Them All!

# Telugu Association Inc.
# VANITHA MANDALI
## HOSTING
## NSW CANCER COUNCIL FUNDRAISING EVENT

Australia's BIGGEST MORNING TEA

# Sunday, May 23 2021
## Roselea Community Hall
## 10.30 AM - 4.00 PM

https://www.biggestmorningtea.com.au/fundraisers/STAVanitha/nsw

## BUY TICKETS WITH BANK TRANSFER

FAMILY OF 4- $50
CHILDREN (UNDER 5YRS FREE)
ADULT: $15 (18+)
CHILD: $10

ACCOUNT NAME: TELUGU ASSOCIATION INCORPORATED
BANK NAME: COMMONWEALTH BANK OF AUSTRALIA
BRANCH-BSB: 062 223
ACCOUNT NUMBER: 1120 7061
PAYMENT DESCRIPTION : VMCC2021

## For more details Contact Us

SHOBA VENNELAKANTI
CO-ORDINATOR
0409420097
VANITHA@SYDNEYTELUGU.ORG

APARNA SUSARLA
SECRETARY
0424558371
SECRETARY@SYDNEYTELUGU.ORG

## VM TEAM

| | | | | |
|---|---|---|---|---|
| Vani Motamarri<br>0418184111 | Neeraja Namburi<br>0406284318 | Jyothi Voleti<br>0411 887 462 | Sasikala Raghavulu<br>0413328763 | Susheela Ayalasomayajula<br>0423684465 |
| Lakshmi Theertham<br>0402345007 | Sangita Sagi<br>0421640719 | Malathi Pola<br>0469304247 | Latha Paramatmuni<br>0402356505 | EC@SYDNEYTELUGU.ORG |

DO IT FOR CANCER

EVERY DOLLAR RAISED HELPS SUPPORT THOSE IMPACTED BY CANCER

STA Vanitha
Royal Tea Member